# తెలంగాణ కిరణం

శనివారం, ఆగష్టు 10, 2024

ప్రజల కోసం - మాఅక్షరం

సంపుటి : 14 సంచిక : 85 పేజీలు : 8

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, rangareddy, nizamabad, nalgonda


# 17 నెలల తర్వాత ఊరట

## - ఓనీశ్ సిసోడియాకు సుప్రీంకోర్టు బెయిల్

**- మనీశ్ సిసోడియాపై మనీల్యాండరింగ్ ఆరోపణలు - 2023 ఫిబ్రవరి 26న అరెస్ట్ చేసిన సీబీఐ అధికారులు**

**- 17 నెలల నుంచి తిహార్ జైల్లోనే గడుపుతోన్న ఆప్ నేత**



**న్యూఢిల్లీ** ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టయిన ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు, ఢిల్లీ మాజీ మంత్రి మనీష్ సిసోడియాకు భారీ ఊరట లభించింది. సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. ఈడీ, సీబీఐ రెండు కేసుల్లో రూ.10 లక్షల పూచీకత్తుపై బెయిల్ ఇచ్చింది. ఫిబ్రవరి 26, 2023న అరెస్టయిన మనీష్ సిసోడియా గత 17 నెలల నుంచి జైల్లోనే ఉన్నారు. పలుసార్లు ఆయన వేసిన బెయిల్ పిటిషన్లను కోర్టులు తిరస్కరించాయి. చివరకు సుదీర్ఘ న్యాయ పోరాటం అనంతరం సుప్రీంకోర్టు తాజాగా ఉపశమనం కలిగించింది. అయితే, మాజీ మంత్రి తన పాస్‌పోర్ట్ సరెండర్ చేయాలని కోర్టు ఆదేశించింది. విచారణలో జాప్యం కావడం వల్లే బెయిల్ మంజూరు చేస్తున్నట్టు స్పష్టం చేసిన న్యాయస్థానం సాక్షులను ప్రభావితం చేయరాదని పేర్కొంది. మనీష్ సిసోడియా బెయిల్ పిటిషన్‌పై ఆగస్టు 6న విచారణ పూర్తిచేసిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌ల ధర్మాసనం తీర్పును రిజర్వులో పెట్టింది. శుక్రవారం ఉదయం తీర్పు వెలువరించిన ధర్మాసనం సిసోడియాను మళ్లీ ట్రయల్ కోర్టుకు పంపితే అది న్యాయాన్ని అపహాస్యం చేయడమే అవుతుందని వ్యాఖ్యానించారు. సిసోడియా గత 17 నెలలుగా కస్టడీలో ఉన్నారని, ఇంకా విచారణ ప్రారంభం కాలేదని, దీంతో ఆయన సత్వర విచారణ హక్కును కోల్పోతున్నారని కోర్టు పేర్కొంది.సిసోడియాకు బెయిల్‌ను సీబీఐ, ఈడీలు వ్యతిరేకించాయి. జైలు నుంచి బయటకు వస్తే ఆయన సాక్షులను ప్రభావితం చేస్తారని వాదించాయి. కానీ, న్యాయస్థానం మాత్రం వారి వాదనలను తోసిపుచ్చింది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో 2023 ఫిబ్రవరి 26న సిసోడియాను సీబీఐ అరెస్ట్ చేయగా మనీల్యాండరింగ్ ఆరోపణలతో అదే ఏడాది మార్చి 9న ఈడీ అదుపులోకి తీసుకుంది. అప్పటి నుంచి ఆయన తీహార్ జైల్లోనే ఉన్నారు. అయితే, విచారణ సమయంలో కేసు దర్యాప్తు ఎప్పటిలోగా పూర్తవుతుందని సీబీఐ, ఈడీలను న్యాయస్థానం ప్రశ్నించింది. ఈ కేసుల్లో 493 మంది సాక్షులను విచారించారని, ఇంకా ఎన్నాళ్లు పడుతుందని నిలదీసింది. సీబీఐ, ఈడీ దాఖలు చేసిన ప్రతి కేసులో ఎనిమిది మంది కీలక సాక్షులు ఉన్నారని వాటి తరఫున హాజరైన న్యాయవాది నొక్కిచెప్పారు దర్యాప్తు సంస్థల వల్ల జాప్యం జరిగిందన్న సిసోడియా వాదనను ఆయన తోసిపుచ్చారు. సిసోడియా పిటిషన్లపై జులై 16 నాటి విచారణ సందర్భంగా ఈడీ, సీబీఐల ప్రతిస్పందనను సుప్రీంకోర్టు కోరింది. ఈ ఏడాది మే 21న ఆయనకు ఢిల్లీ హైకోర్టు బెయిల్ నిరాకరించడాన్ని సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అంతకు ముందు ఏప్రిల్ 30 ట్రయల్ కోర్టులో చుక్కెదురు కావడంతో హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ వ్యతిరేకంగా తీర్పు రావడంతో అత్యున్నత న్యాయస్థానానికి వెళ్లారు. సిసోడియాకు బెయిల్ రావడంతో ఆప్ కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు.

# ఆగష్టు 15లోపు

# రెండు లక్షల రుణమాఫీ

**- వైరా సభ ద్వారా రైతులకు రుణవిముక్తి ప్రకటన**

**- రైతులతో ఆనాడు భారీ బహిరంగ సభ**

**- ఇందిరమ్మ రాజ్యంతో రైతుల్లో ఆనందం**

**- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి**



**ఖమ్మం :** రెండు లక్షల వరకు ఆగష్టు 15లోపు చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో నిబద్ధతతో పని చేస్తున్నామన్నారు. ఆగస్ట్ 15లోపు రుణాలు వైరాలో భారీ రైతు బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున పాల్గొంటారన్నారు. వైరా నుంచి ఆగష్టు 15న రాష్ట్రంలో రైతులకు రుణ విముక్తి చేస్తామని స్పష్టం చేశారు. రైతుల రుణమాఫీ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చాలెంజ్ చేశారని.... కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టడం కోసం వైరా సభలో రైతులు పండుగ లాగా పాల్గొని మన రైతాంగ సోదరులు మంచి సందేశం ఇచ్చేలా సభ జరుపుతామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని భట్టి విక్రమార్క అన్నారు. శు క్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత 2 లక్షల రైతుల రుణ మాఫీ చేస్తాం అని హామీ ఇచ్చామని.. చేసి చూపిస్తున్నామని తెలిపారు. జూలై 15 న జీవో ఇచ్చామని.. 18 జూలైన ఒక లక్ష రూపాయల రుషమాఫీ 6,983 కోట్లు విడుదల చేశామని తెలిపారు. రెండవ సారీ రూ.6190.02 కోట్లతో జూలై మాసంలో మళ్ళీ విడుదల చేశామన్నారు. లక్షన్నర వరకు రుణం ఉన్న వాళ్ళందరికి నేరుగా 12289 కోట్లు 16.29 లక్షల కుటుంబాలకు నిధులు విడుదల చేశామని తెలిపారు. ఈ్రాష్ట్ర బ్జడెట్‌లో రుణ మాఫీ ఒక్కటే కాదు... రైతు భీమాకి సంబంధించి ఒక వెయ్యి , 500 కోట్లు రైతుల తరుపున ప్రభుత్వం కడుతుందన్నారు. క్రాప్ట్ ఇన్సూరెన్స్ కూడా చేస్తున్నామన్నారు. రైతులు కట్టాల్సిన రూ.1,350 కోట్లు కడుతున్నామని వెల్లడించారు. వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.72 వేల కోట్లు కేటాయించామన్నారు. పండే ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఉద్యానవన పంటలు, డ్రిప్, సింప్సన్‌కు ఆధునీకరణకు నిధులు మంజూరు చేశామన్నారు. రూ.1,450 కోట్లతో పూర్తి చేసే రాజీవ్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులను రీ డిజైన్ చేసి సీతారామ పేరు పెట్టి కేసీఆర్ ప్రభుత్వం రూ.23 వేల కోట్లుకు పెంచి దోపిడీ చేసిందని ఆరోపించారు. ఆనాటి నుంచి కాంగ్రెస్ ఖండిస్తూ వస్తోందన్నారు. రూ.8 వేల కోట్లు ఖర్చు పెట్టినా ఒక ఎకరాకు నీరు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు.

2లో ▶

# కవితకు వచ్చే వారం

# బెయిల్

## - కేటీఆర్ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్** ఢిల్లీ లిక్కర్ కేసులో తీహార్ జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవితకు వచ్చే వారం బెయిల్ వస్తుందని ఆమె సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెబుతున్నారు. ఇప్పటికే బెయిల్ ప్రాసెస్ నడుస్తోందన్నని తెలంగాణ భవన్‌లో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ చెప్పారు. కవిత జైల్లో 11కిలోల బరువు తగ్గారని, కొన్ని ఆరోగ్య సమస్యలు కూడా ఉన్నాయన్నారు. జైల్లో కవితకు బీపీ వచ్చింది రోజుకు రెండు ట్యాబ్లెట్స్ వేసుకోవాల్సి వస్తుంది, జైలు అపరిశుభ్రంగా ఉండటంతో పాటు 11వేల మంది ఖైదీలు ఉండాల్సిన ఆ జైల్లో ఏకంగా 30వేల మందిని ఉంచారని కేటీఆర్ చిట్ చాట్ లో తెలిపారు. జైల్లో కవిత చాలా ఇబ్బంది పడుతున్నారు కానీ జైలుకు వెళ్లి వచ్చిన వారు భవిష్యత్ లో పెద్ద లీడర్లు అయిన ప్రచారం కూడా ఉందని ఆయన గుర్తు చేశారు.ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితను మార్చి పదిహేనో తేదీన ఈడీ అధికారులు హైదరాబాద్‌లో అరెస్టు చేసి ఢిల్లీకి తీసుకెళ్లారు. అప్పట్నుంచి ఆమె జైల్లోనే ఉన్నారు. బెయిల్ కోసం చేస్తున్న ప్రయత్నాలు ఫలితం ఇవ్వడం లేదు. రెండు రోజుల కిందట చార్జిషీట్‌లో తప్పులు ఉన్నందున తనకు డీఫాల్ట్ బెయిల్ ఇవ్వాలని వేసిన పిటిషన్ ను కూడా ఉపసంహరించుకున్నారు. రెగ్యులర్ బెయిల్ పిటిషన్లపై విచారణ జరగాల్సి ఉంది. కేటీఆర్, హరీష్ రావు గత ఐదు రోజులుగా ఢిల్లీలోనే మకాం వేసి.. న్యాయనిపుణులతో సంప్రదింపులు జరిపి వచ్చారు. పదిహేడు నెలలుగా జైల్లో ఉన్న ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం సిసోడియాకు శుక్రవారమే సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. సీబీఐ దర్యాప్తు పూర్తయిందని చార్జిషీట్లు దాఖలు చేసినందున ఇక బెయిల్ కోసం నిందితులు దరఖాస్తులు చేసుకుంటే సానుకూల ఫలితం వస్తుందని భావిస్తున్నారు. ఈ క్రమంలో సిసోడియాకు బెయిల్ రావడంతో. ఇతర నిందితుల్లోనూ ఆశలు చిగురించాయి. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కూడా

2లో ▶

# రాష్ట్రానికి లక్ష్య నినాదం

**- తెలంగాణ ఫ్యూచర్ స్టేట్ - తెలంగాణకు ట్యాగ్‌లైన్ పెట్టిన సీఎం రేవంత్ రెడ్డి**

**- మన లక్ష్యం సూచించే ట్యాగ్‌లైన్ ఇదే - అంతా అలానే పిలవాలని సూచన**



**హైదరాబాద్** తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొత్త బ్రాండ్ తీసుకొచ్చారు. ఇకపై తెలంగాణను తెలంగాణ.. ది ఫ్యూచర్ స్టేట్‌గా పిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కొత్త నినాదాన్ని వీలైనంత త్వరగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఇకపై రాష్ట్రానికి ఇదే ట్యాగ్‌లైన్‌గా నిలవనుందన్నారు.

### తెలంగాణ...ఫ్యూచర్ స్టేట్

తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ముందడుగు వేశారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసురావడమే లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ఆయన తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచవ్యాప్తంగా అందరూ త్వరగా గుర్తుంచుకునేలా ట్యాగ్‌లైన్ సూచించారు. ఇకపై తెలంగాణను తెలంగాణ దిఫ్యూచర్ స్టేట్‌గా పిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో నాల్గో నగరంలో నిర్మిస్తున్నామని ఇందులో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్, నెట్ జీరో లాంటి ప్రాజెక్టలతో తెలంగాణ రాష్ట్రం భవిష్యత్ పూర్తిగా మారనుందన్న ఆయన అందుకే దీన్ని ది ఫ్యూచర్ స్టేట్‌గా నామకరణం చేశామన్నారు. అమెరికాలోని కాలిఫోర్నియాలో ఇండియన్ కాన్సులేట్ జనరల్ నిర్వహించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బిజినెస్ రౌండ్ టేబుల్ యూనికార్న్ సీఈవోలతో భేటీకి సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. మెట్రోసిటీగా ఎదిగిన హైదరాబాద్ ను మరింత విస్తరిస్తున్నామని కొత్తగా మరో మహానగరమే నిర్మిస్తున్నామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి పెట్టుబడులు పెట్టేందుకు తరలిరావాని కోరారు.

అమెరికా తరహాలో కొత్త నినాదం 2లో ▶

# ప్రాజెక్టుల పేరుతో

# భారీగా దోపిడీ

**- కాళేశ్వరంలో ప్రజల సొమ్ము లూటీ**

**- సీతారామ ప్రాజెక్టులోనూ 8వేల కోట్లు కాజేశారు**

**- ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించిన పొంగులేటి**



**ఖమ్మం:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో దోచుకుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరోమారు ఆరోపించారు. కాళేశ్వరం, ఇరిగేషన్‌లో ప్రజల సొమ్ము లూఠీ చేశారని ఆరోపణలు చేశారు. శుక్రవారం నాడు ఏన్కూర్ వద్ద సీతారామ ప్రాజెక్ట్ కాలువల నిర్మాణ పనులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... రీ డిజైన్ పేరుతో సీతారామ ప్రాజెక్టుకు రూ. 18వేల కోట్లతో కేసీఆర్ ప్రభుత్వం పనులు చేపట్టి రూ.8 వేల కోట్ల ప్రజల సొమ్మును కాజేసిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రాజెక్టులు అన్ని సాగులోకి తెచ్చి రైతులకు ఉపయోగపడాలని శరవేగంగా పనులు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.సీతారామతో లక్షా 35 వేల ఎకరాలు వైరా, లంకా సాగర్ ప్రాజెక్టలు మైనర్ ఇరిగేషన్‌లో అనుసంధానం చేస్తున్నామని


2లో ▶

# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై జేపీసీ ఏర్పాటు

## - కమిటీలో డీకే అరుణ, అసదుద్దీన్ ఒవైసీ







**న్యూఢిల్లీ** వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుని ఇటీవలే కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఈ బిల్లుపై ప్రతిపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ఇది రాజ్యాంగ విరుద్ధమని మండి పడుతున్నాయి. కేంద్రం మాత్రం వక్ఫ్ బోర్డు పేరుతో మాఫియా తయారవుతోందని, దాన్ని కట్టడి చేసేందుకే ప్రయత్నిస్తున్నామని తేల్చి చెప్పింది. ఏ మతానికీ ఇది వ్యతిరేకం కాదని వివరిస్తోంది. ఈ క్రమంలోనే కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు కీలక ప్రకటన చేశారు. ఈ బిల్లుని రివ్యూ చేసేందుకు జాయింట్ పార్లమెంటరీ కమిటీ ని ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. ఈ కమిటీలో మొత్తం 21 మంది సభ్యులుంటారని స్పష్టం చేశారు. వాళ్ల పేర్లనూ వెల్లడించారు. అధికార పక్షంలోని నేతలతో పాటు ప్రతిపక్షంలోనూ నాయకులనూ ఇందులో సభ్యులుగా చేర్చింది ప్రభుత్వం. ఈ 21 మంది సభ్యుల్లో తేజస్వీ యాదవ్, అసదుద్దీన్ ఒవైసీతో పాటు డీకే అరుణకు కూడా చోటు దక్కింది. ఈ జాబితాలో లావు కృష్ణదేవరాయలు ఉన్నారు. ఈ కమిటీ బిల్లుని పూర్తి స్థాయిలో సమీక్షించనుంది. రాజ్యసభ నుంచి మరో 10 మంది సభ్యులను చేర్చేందుకు పేర్లు ప్రతిపాదించాలని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు కోరారు.ఈ బిల్లుపై ఎలాంటి వివాదాలు తలెత్తకుండా ఉండేందుకు ఇలా జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేసింది కేంద్రం. ఇందులో ప్రతిపక్ష ఎంపీలకూ చోటు ఇచ్చింది. బీజేపీ మిత్రపక్షాలు పూర్తిస్థాయిలో ఈ బిల్లుకి మద్దతు ఇచ్చాయి. ప్రతిపక్షాలు మాత్రం అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. అయితే కాంగ్రెస్ తప్పుల్ని సరి చేస్తున్నామని

2లో ▶

## పొత్తూరి నరేష్ ఆధ్వర్యంలో..
# ఘనంగా యూత్ కాంగ్రెస్ "ఆవిర్భావదినోత్సవం"



వేములవాడ ఆగస్టు 9, (తెలంగాణ కిరణం విలేకరి): వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు అభ్యర్థి పొత్తూరి నరేష్ ఆధ్వర్యంలో.. వేములవాడ రూరల్ మండలంలోని నూకలమర్రి గ్రామంలో 64వ యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గొప్పతనాన్ని తెల్పుతూ, కాంగ్రెస్ పార్టీ విజయానికి వెన్నంటే ఉండే "యూత్ కాంగ్రెస్" బరువు, బాధ్యతలను తెలియజేశారు. ఈ కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ సభ్యులు గడిల అజయ్, గుగులోత్ వంశీ, వినయ్, రాహుల్, రిత్విక్, బన్నీ, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేశారు.

# ప్రభుత్వ కార్యాలయాలపై అవగాహన



అల్లంపూర్ ఆగస్టు 9 (తెలంగాణ కిరణం): వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రమైన శాంతినగర్ లోని సరస్వతి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులకు ప్రస్తుత సమాజానికి అనుగుణంగా విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో మండల సమీకృత కార్యాలయాలను చూపించడం జరిగింది. ముఖ్యంగా పోలీస్ స్టేషన్ ,మండల తహసీల్దార్ ఆఫీస్ మండల ప్రజా పరిషత్ ఆఫీస్ ,అగ్రికల్చర్ ఆఫీస్ ,ఎంఈఓ ఆఫీస్ లలోకి విద్యార్థులను తీసుకెళ్లి ఉన్నత అధికారులతో విద్యార్థులను మమేకం చేసి, ప్రతి కార్యాలయంలో జరిగే కార్యకలాపాలను అధికారులను ప్రతిదాన్ని క్షుణ్ణంగా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా చూపించే ప్రయత్నంను సరస్వతి విద్యానికేతన్ కరస్పాండెంట్ ఎన్ మమత చేయడం జరిగింది .ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఎంపిడిఓ రామకృష్ణ ,ప్రస్తుత ఎమ్మార్వో శ్రీనివాస్ జోషి ,పోలీస్ స్టేషన్ ఎస్ఐ సంతోష్ అందరూ ఉన్నత అధికారులు మాట్లాడుతూ విద్యార్థులు ఇలా కార్యాలయాలకు వచ్చి కార్యాలయాలలో జరిగే సమాచారాన్ని తెలుసుకోవడం చాలా మంచి పరిణామం అని, విద్యార్థులను పాఠశాల తరగతి గదులకు పరిమితం చేయకుండా సమాజంలో చదువుతోపాటు అన్ని విషయాలను ఈ విధంగా తెలియజేయడం చాలా మంచి విషయం అని సరస్వతి విద్యానికేతన్ పాఠశాల బృందానికి మరియు ఇలాంటి వినూత్న ప్రయత్నం చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్ రవి కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల బృందం గోవిందు, నవీన్, మునిస్వామి, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుని చొరవతో..
## ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ అందజేత



ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 09, (తెలంగాణ కిరణం విలేకరి): రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పెరుగుతున్న



సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా పిల్లలకు కంప్యూటర్ విద్యను అందించడానికి అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో స్థిరపడినశనిగారపు ప్రవీణ్ శనిగారపు నవీన్ 20,000 వేల రూపాయలువిలువగల కంప్యూటర్ను తమ బంధువు అయిన రామగిరి దేవేందర్ చేత పాఠశాలకు అందించడం జరిగింది. వారికి పాఠశాల యాజమాన్యం పిల్లల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు..

**మణుగూరు** ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను మణుగూరు డివిజన్ వ్యాప్తంగా ఆదివాసి జేఏసీ,కుల సంఘాలు ఘనంగా జరుపుకున్నారు. మణుగూరులోని హనుమాన్ టెంపుల్ నుండి ఆదివాసీ జేఏసీ సంఘాలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్లోని కొమరం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసీ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా డోలు వాయిద్యాలు కొమ్ము నృత్యాలు ఆకట్టుకున్నాయి. స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గిరిజన కొమ్ము నృత్యాలో పాల్గొని ఉత్తేజపరిచారు.

# గుంటూరు నగరంలో కార్డాన్ అండ్ సెర్చ్

**- తెల్లవారు జామున మొదలైన సెర్చ్ ఆపరేషన్**

**గుంటూరు** గుంటూరు నగరంలో దాదాపు 145 మంది పోలీస్ సిబ్బందితో సమస్యాత్మక ప్రాంతాల్లో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. గుంటూరు మిర్చి యార్డు సమీపంలో ఉన్న కొత్త కాలనిలో సెర్చ్ ఆపరేషన్ జరిగింది. ఆరు సంవత్సరాల తర్వాత గుంటూరు నగరంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ మళ్లీ మొదలయింది. అనుమానిత వ్యక్తులపై నిఘా పెట్టినట్టు ఎస్పీ వెల్లడించారు. పత్రాలు లేని 18 వాహనాలు సీజు చేసారు. తనిఖీల్లో సి.ఐ లు ఏ.ఎస్పీలు డి.ఎస్పీలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా గంగాలమ్మ జాతర

**పిఠాపురం** పిఠాపురం మండలం రాపర్తి గ్రామంలో గ్రామదేవతగా పూజలు అందుకుంటున్న శ్రీ గంగాలమ్మతల్లి జాతర మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి.ముందుగా గంగాలమ్మతల్లికి ప్రత్యేక పూజలను భక్తులు నిర్వహించారు.తప్పెటగుళ్ళు,కోలాటాలు,విచిత్ర వేషధారణలు తదితర కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా ముప్పిడి వెంకటరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.,గత 30 సంవత్సరాలుగా ఈ గంగాలమ్మతల్లి జాతర మహోత్సవాలు నిర్వహించడం జరుగుతోందని,జాతర మహోత్సవానికి సహకరించిన ప్రతీఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు..

# అన్నా క్యాంటీన్‌ను సందర్శించిన టీడీపీ నేత వర్మ

**పిఠాపురం** చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లను ఏర్పాటుచేసి పేదలందరికీ కడుపునింపితే తర్వాత వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు తొలగించివేసి పేదల కడుపు కొట్టాడని,అయినాసరే చంద్రబాబునాయుడు ఆదేశాలమేరకు నాలుగున్నరేళ్ళుగా పిఠాపురంలో వర్మాస్ కావ్య ఫౌండేషన్ ద్వారా తాను పేదల ఆకలి తీర్చానని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ పేర్కొన్నారు.
వాయిస్ ఓవర్:- పిఠాపురం కాయగూరల మార్కెట్ సెంటర్ వద్ద వర్మాస్ కావ్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ను టీడీపీ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే వర్మ సందర్శించారు.పేదలకు మాజీ ఎమ్మెల్యే వర్మే స్వయంగా వడ్డించి,వారితోపాటు ఆయన కూడా భుజించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వర్మ మీడియాతో మాట్లాడుతూ.,ఆగష్టు 15 నుంచి కూటమి ప్రభుత్వం అన్నా క్యాంటీన్లను పునఃప్రారంభించనుందని,ఇకనుంచి పేదలంలరూ అన్నాక్యాంటీన్లలో వారి ఆకలిని తీర్చుకోవాలని విజ్ఞప్తిచేశారు.ఈ నాలుగున్నరేళ్ళూ అన్నా క్యాంటీన్ నిర్వహణకు సహకరించిన పార్టీ నాయకులకు,కార్యకర్తలకు,నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొండేపూడి ప్రకాశ్,పిల్లి చిన్నా,నామా దొరబాబు,స్వామిరెడ్డి అప్పలరాజు,సఖుమళ్ళ గంగాధర్,సోము సత్తిబాబు,సూరవరపు సుబ్బారావు,నల్లా శ్రీను,చవ్వాకుల రామచంద్రరావు,రావుల రమేశ్,నూతాటి ప్రకాశ్,శీరం భద్రరావు,ఆలం దొరబాబు తదితరులు పాల్గొన్నారు..

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవ ర్యాలీ

**- పాల్గొన్న ఎమ్మెల్యే**

**రాజమండ్రి** ప్రాచీనచరిత్రకు, సంస్కృతికీ, సంప్రదాయాలకు, నిరాడంబరతకు నిలువుటద్దంగా నిలిచే జీవన శైలి ఆదివాసుల సొంతం.. ప్రకృతి మాత బిడ్డలైన గిరిపుత్రులకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ తూర్పు గోదావరి జిల్లా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ జిల్లా స్థాయి వేడుకలలో భాగంగా రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీ నుండి కంబాల చెరువు వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పాల్గొన్ఆరు.తరువాత ఆదివాసీ సాంప్రదాయ నృత్యం చేస్తున్న విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే నృత్యం చేసి అందరినీ ఆశ్చర్యపరిచి విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు, సంబంధిత జిల్లా అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# ప్రమాదంలో బోటు మునక.. మత్స్యకారులు క్షేమం



**విశాఖపట్నం** విశాఖ సముద్ర తీరంలో ఓ ఫిషింగ్ బోట్ ముక్కలైంది. ఓ ఫిషింగ్ బోట్ అలలధాటికి కొట్టుకు పోయి రాళ్ళ మధ్య చిక్కుకుంది. మత్స్యకారులు దానిని తరలించేందుకు ప్రయత్నా లు చేస్తుండగానే.. అది పూర్తిగా సముద్రంలో మునిగిపోయింది. మత్స్యకారులు రోజూ వెళ్ళినట్టే ఉదయం బోట్ లో చేపల వేటకు వెళ్ళగా, ఇంజిన్ లో తలెత్తిన సాం కేతిక సమస్యలతో ఎటూ కదలక తీరానికి సమీపంలో నిలిచిపోయిం ది.
మరమ్మత్తుల కోసం ఇతర బోట్ల సహాయంతో దానిని ఒడ్డుకు చేర్చే ప్రయత్నంలో లంగరు తెగి, అలల ధాటికి కొట్టుకుపోయి రాళ్ళ మధ్య చిక్కుకుంది. రాళ్ళ తాకిడికి బోట్ ముక్కలయ్యి సముద్రంలో మునిగి పోయింది. ప్రమాద సమయంలో బోట్ లోని మత్స్యకారులంతా సుర క్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు. విరిగిన బోట్ విలువ 20 లక్షలు ఉంటుందని, తమ ఉపాధి నాశనం అయిందని కన్నీళ్ళు పెట్టుకున్నారు

# టీడీపీ గేట్లు తెరిస్తే వైకాపా ఖాళీ

**విశాఖపట్నం** తెలుగుదేశం పార్టీ గేట్లు తెరిస్తే వైసీపీ ఖాళీ అవుతుందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో 10 స్థానాలు గెలిచిన నేప థ్యంలో ఆయన మీడియాతో మాట్లా డారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ టీడీపీ దే విజయమని చెప్పారు. జగన్ను కలిసిన కార్పొరేటర్లు కూడా వాళ్ల పార్టీ అభ్యర్థులకు ఓటు వేయలేదని వ్యాఖ్యానించారు.జగన్ హయాంలో విశాఖలో భారీగా భూకుంభకోణాలు జరిగాయని, వాటన్నింటిపై సమగ్ర దర్యాప్తు జరిపిస్తామన్నారు. దోచు కున్న భూముల సర్వే నెంబర్లతో సహా పూర్తి నివేదిక ప్రభుత్వానికి అందజేస్తామని గంటా శ్రీనివాసరావు హెచ్చరించారు.

## వైకాపా ఎంపిటీసీలు
# టిడిపిలో చేరిక



**నందికొట్కూరు** నందికొట్కూరు మండలం బ్రాహ్మణకొట్కూరు గ్రామ ఎంపిటీసీ-1 బొల్లి సురేష్ బాబు, ఎంపిటీసీ అ-2 దాసరి నాగేశ్వరరావు మరియు ఆర్.గిడ్డయ్య (మాజీ విద్యా కమిటీ చైర్మన్) తదితరులు గ్రామ నాయకులు ఉదయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే జయసూర్య సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో ఖాజా బాషా, పుల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆగష్టు 15లోపు రెండు లక్షల రుణమాఫీ

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రుల సమక్షంలో రివ్యూ చేశామన్నారు. తక్కువ ఖర్చుతో నీళ్ళు పారించే విధానంతో అతి తక్కువ ఖర్చుతో కేవలం రూ.75 కోట్లతో లక్షన్నర ఎకరాలు పండించేలా సీతారామ ప్రాజెక్ట్ లింకు కెనాల్‌తో పనులు చేశామన్నారు. ఎన్ఎస్పీ లింకు , వైరా కెనాల్‌కు లింకు కలపటమే రేపటి కార్యక్రమమని... ఇదీ మా నిబద్ధతకు తార్కాణం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# ప్రాజెక్టుల పేరుతో భారీగా దోపిడీ

అన్నారు. ఈ నెల 15వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తారని వెల్లడించారు. రాబోయే కొద్ది రోజుల్లో సీతారామ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు అడ్డంకులు ఉన్నా అధిగమిస్తామని అన్నారు. లక్షా 75 వేల ఎకరాలు సాగులోకి మొదటి విడతలో తీసుకురాబోతున్నామని చెప్పారు. రైతుల రుణమాఫీ చేశామని తెలిపారు. రూ.లక్షా 50 వేల నుంచి 2లక్షల వరకు బ్యాంకులో రుణం ఉన్న అన్నదాతలకు మాఫీ చేస్తామని, రూ.31వేల కోట్లు రైతులకు ఇచ్చే పరిస్థితి లేదని.. అయినా రైతుల ప్రభుత్వం కాబట్టి రుణమాఫీ చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రూ. 2లక్షలకు పైగా రుణాలు దాటిన రైతులు నగదు చెల్లించాలని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇస్తామని అన్నారు. మొదటి విడతగా 4లక్షల ఇళ్లు అందజేస్తామని ప్రకటించారు. కేసీఆర్ ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయని చెప్పారు. నిరుపయోగంగా ఉన్న ఇళ్లను పూర్తి చేస్తామని అన్నారు. తెల్ల రేషన్ కార్డుల కోసం పేదలు ఎదురు చూస్తున్నారన్నారు. హెల్త్ కార్డు... తెల్లరేషన్ కార్డులు త్వరలోనే ఇస్తామని ప్రకటించారు.ధరణీ అనే భూతంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని దానికి మోక్షం కల్పిస్తామని తెలిపారు. అద్భుతమైన రెవెన్యూ చట్టం తీసుకుని రాబోతున్నామని స్పష్టం చేశారు. 80 వేలు పుస్తకాలు చదివిన దొరవారు సూచనలు చేస్తే పరిశీలించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యం ప్రతి ఒక్కరి కలను నెరవేరుస్తుందని ఉద్ఘాటించారు. ప్రభుత్వ భూమి, నిధులు దుర్వినియోగం కాకుండా కాపాడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై జేపీసీ ఏర్పాటు

తేల్చి చెబుతోంది కేంద్రం. వక్ఫ్ బోర్డుల ఆధిపత్యం విషయంలో కాంగ్రెస్ చాలా ఉదాసీనంగా వ్యవహరించిందని స్పష్టం చేసింది. పైగా ఈ ప్రతిపాదనలన్నీ ఒకప్పుడు కాంగ్రెస్ చేసినవేనని, ఇప్పుడు తాము అమల్లోకి తీసుకొస్తున్నామని కిరణ్ రిజిజు వెల్లడించారు. కేవలం ఆ మాఫియాని కంట్రోల్ చేయడం తప్ప మరే ఉద్దేశమూ లేదని అన్నారు. వక్ఫ్ బోర్డుల పరిధిలో లక్షల ఎకరాలున్నాయి. వీటన్నింటిపైనా నిఘా పెట్టే అధికారం లభించేలా సవరణలు చేసింది కేంద్రం. వివాదాస్పద భూములను పరిశీలించడంతో పాటు వాటి పరిష్కార బాధ్యతల్ని కలెక్టర్లకే అప్పగించనుంది. అవి ప్రభుత్వ భూములా, లేదా వక్ఫ్ ఆస్తులా అన్నది కలెక్టర్లే తేల్చేస్తారు. ఇక ప్రత్యేకంగా సెంట్రల్ కౌన్సిల్‌నీ ఏర్పాటు చేయనుంది ప్రభుత్వం. ఈ కౌన్సిల్‌లో ముస్లిం మహిళలకూ చోటు దక్కనుంది. ముస్లిమేతరులనూ సభ్యులుగా చేర్చనుంది. దీనిపైనా ప్రతిపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి.

# రాష్ట్రానికి లక్ష్య నినాదం

అమెరికాలో ఏ నగరానికి ఆనగరం ప్రత్యేకమేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అమెరికా పర్యటనలో వివిధ రాష్ట్రాలు వెళ్లినప్పుడు ప్రతి రాష్ట్రానికి దాని గుర్తింపు తెలియజేసేలా ఓ సరికొత్త ట్యాగ్‌లైన్ ఉండడాన్ని సీఎం రేవంత్ గమనించారు. అవుటాఫ్ మెనీ వన్ అనేది న్యూయార్క్ నినాదం కాగా టెక్సాస్‌ను లోన్ స్టార్ స్టేట్ అని పిలుస్తారని తెలుసుకున్నారు. అలాగే కాలిఫోర్నియాకు యురేకా అనే ట్యాగ్‌లైన్ ఉండడాన్ని గమనించారు. ఇదంతా ఎందుకు అని అక్కడి వారిని సంప్రదించగా ఇదే తమ బ్రాండ్ నినాదమని చెప్పారు. ప్రజలకు బాగా గుర్తుండిపోవాలన్నా నిత్యం తమలో స్ఫూర్తి నింపేలా ఆయా రాష్ట్రాలకు ట్యాగ్‌లైన్స్ పెట్టుకుంటారని తెలిసింది. అక్కడి ప్రజలకు ఎక్కువ ఆ రాష్ట్రం పేరు కన్నా ట్యాగ్‌లైన్లే గుర్తుంటాయని చెప్పారు. దీంతో అప్పటికప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి ఓ నిర్ణయం తీసుకున్నారు. అమెరికాలోని రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణకు ఓ ట్యాగ్‌ల్యాన్ పెట్టారు. తెలంగాణ ది ఫ్యూచర్ స్టేట్ అంటూ నామకరణం చేశారు.ఇకపై రాష్ట్రాన్ని అందరూ ఇలాగే పిలవాలని పిలుపునిచ్చారు. ఫ్యూచర్ స్టేట్‌లో పెట్టుబడులు పెడితే మీ ఫ్యూచర్‌కు ఢోకా ఉండదని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. రానున్నది అంతా ఏఐ టెక్నాలజీ కావడంతో సీఎం రేవంత్‌రెడ్డి బృందం ఆ తరహా పరిశ్రమలను హైదరాబాద్ తీసుకొచ్చేందుకు శతవిధాల ప్రయత్నాలు చేస్తోంది. ఐటీ పరిశ్రమలకు హైదరాబాద్ స్వర్గధామమని మంత్రి శ్రీధర్‌బాబు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం సైతం పెట్టుబడులకు అనుకూలమైన విధానాలను అనుసరిస్తుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనికార్న్ కంపెనీల వ్యవస్థాపకులు హైదరాబాద్ వచ్చి అక్కడి పరిస్థితులను చూసి పెట్టుబడులు పెట్టాలని కోరారు. ప్రభుత్వం తరఫున అన్ని అనుమతులు, సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి శీధర్‌బాబు హామీ ఇచ్చారు. తప్పకుండా రాష్ట్రానికి రావాలని కోరారు.

# కవితకు వచ్చే వారం బెయిల్

ఇంకా జైల్లోనే ఉన్నారు. ఆయనకు ఈడీ కేసులో బెయిల్ వచ్చింది కానీ కానీ సీబీఐ కేసులో ఇంకా బెయిల్ రావాల్సి ఉంది.ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో సీబీఐతో పాటు ఈడీ కూడా కేసులు నమోదు చేయడంతో అరెస్టయిన వారికి బెయిల్ రావడంలో చాలా ఆలస్యం జరుగుతోంది. అప్రూవర్లుగా మారిన వారికి మాత్రమే ఇప్పటి వరకూ బెయిల్స్ వచ్చాయి. ఇప్పుడు నిందితులకు బెయిల్స్ వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. కవితకు మెడికల్ గ్రౌండ్స్ మీద అయినా బెయిల్ వస్తుందని కేటీఆర్ గట్టి నమ్మకంతో ఉన్నారని అనుకోవచ్చు.

## మునిసిపల్ రెవెన్యూ అధికారి
# ఇంటిపై ఏసీబీ దాడి

**నిజామాబాద్** మున్సిపల్ కార్పోరేషన్ రెవెన్యూ ఆఫీసర్ నరేందర్ ఇంటిపై ఎసిబి దాడులు జరిపింది. ఆదాయానికి మించి ఆస్తులున్నట్లు ఆరోపణలు రావడంతో సోదాలు జరిగాయి. విలువైన పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

# అడవుల పెంపుకు కృషి చేయాలి

**- ఎమ్మెల్యే కోరం కనకయ్య...**

**భద్రాద్రి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో అటవీశాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇల్లందు మునిసిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, డిఎస్పీ చంద్రబాను, ఎఫ్ డి ఓ వెంకన్న, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు... ఈ సందర్భంగా పట్టణంలో నిర్వహించిన ద్విచక్ర వాహన ర్యాలీలో ప్రజాప్రతినిధులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు... అనంతరం ఇల్లందు నేచర్ పార్క్ కోరగుట్ట ప్రాంతంలో ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్ అధికారులు మొక్కలను నాటారు.. అనంతరం ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ... వనాల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఒకనాడు పచ్చని అడవులతో స్వచ్ఛమైన గాలి లభించే పరిస్థితి ఉందని నేడు అడవులు తగ్గి ఆక్సిజన్ కొనుక్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# రిలియన్స్ పేరిట మోసం

**భద్రాద్రి కొత్తగూడెం** ఇల్లందు పట్టణం రెండవ వార్డ్ కు చెందిన విశ్రాంత సింగరేణి ఉద్యోగి కందగట్ల బిక్షపతి కి రిలయన్స్ లోన్ పేరిట తన ఫోన్కు ఓ లింకు వచ్చింది. ఆ లింకును నొక్కిన తర్వాత రిలయన్స్ కంపెనీ ప్రతినిధులమని , మీ సిబిల్ స్కోర్ లోనుకు సరిపోయేంత లేదని చెప్పడంతో, మూడు దఫాలుగా వారు పంపించిన క్యూఆర్ కోడ్ కు ఫోన్ పే ద్వారా బిక్షపతి రూ.36,500 పంపించాడు. ఇంకా 18 వేల రూపాయలు పంపిస్తే పది నిమిషాలలో 3 లక్షల రూపాయల లోను మీ ఎకౌంట్లో జమ అవుతాయని మళ్లీ రిలయన్స్ లోన్ పేరిట ఫోన్ రావడంతో.. మోసపోయానని గ్రహించిన బిక్షపతి1930 కి కాల్ చేయగా వారి సూచన మేరకు, గురువారం రాత్రి ఇల్లందు సైబర్ క్రైమ్ పోలీసులకు బాధితుడు బిక్షపతి ఫిర్యాదు చేశాడు..

# రైతు ఆత్మహత్య

**నిజామాబాద్** జక్రాన్ పల్లి మండలం ఆర్గుల్ లో రైతు ఆత్మహత్య కలకలం రేపింది. అప్పుల బాధ తో కుంట రాజేష్ అనే రైతు ఉరి వేసుకున్నాడు. అప్పులు ఇచ్చిన వారు వేధిస్తున్నారంటూ ఆత్మహత్య కు ముందు వాయిస్ మెసేజ్ పంపాడు.

## నూతన ప్రిన్సిపాల్ పూజారి వెంకటేశ్వర్లుకు ఘన సన్మానం

**- కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు వచ్చే విధంగాకృషి చేయాలి**

**- బొమ్మకంటి బాలరాజు గౌడ్**



యాదాద్రి భువనగిరి, ఆగస్టు 09, (తెలంగాణ కిరణం ప్రతినిధి): యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గం కేంద్రమైన ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ ప్రభుత్వ కళాశాలలో, నూతన ప్రిన్సిపాల్ గాపదవి బాధ్యతలు చేపట్టిన పూజారి వెంకటేశ్వర్లు గౌడ్ నిశనివారం ఆలేరు గోప( గౌడ్ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) అధ్యక్షులు బొమ్మ కంటి బాలరాజు గౌడ్,గౌరవ అధ్యక్షులు గాజుల రామచంద్రయ్య గౌడ్, దూడల చంద్రమౌళి గౌడ్, సంయుక్తంగా ,శాలువాకప్పి సన్మానించారు.ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ కళాశాల విద్యార్థుల సంఖ్య పెంచుతూ, ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేయాలని ,ఇందుకు తల్లిదండ్రుల, సామాజిక సంస్థల సహకారం ప్రజల సహకారం తీసుకోవాలని కోరారు. అదేవిధంగా తెలంగాణరాష్ట్రంలోనే ఆలేరు జూనియర్ కళాశాల విద్యార్థుల్ని అన్ని రంగాల్లో ఉన్నతంగా ఎదగడానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జూకంటి వెంకటేష్, రాములు( లెక్చరర్)తదితరులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

## కె.యం.ప్రతాప్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన శ్రీ సాయి నాయి బ్రాహ్మణ సేవా సంఘం



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 09 (తెలంగాణ కిరణం ప్రతినిధి):** శ్రీ సాయి నాయి బ్రాహ్మణ సేవా సంఘం కుత్బుల్లాపూర్ వార్డ్ - 1, నూతన కార్యవర్గాన్ని సభ్యులు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, ఐక్యమత్యంగా సభ్యులంతా కలిసి ఉండాలన్నారు, తమ తమ సెలూన్ షాపులను సజావుగా నడుపుకోవాలన్నారు, మీరు ఏర్పాటు చేసుకున్నటువంటి హద్దులను అతిక్రమించ వద్దన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు,కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షులు గడిల వెంకటేష్ నాయ, చైర్మన్ ఇవి. నారాయణ నాయి, అధ్యక్షులు ఎం. సాయినాయి, ప్రధాన కార్యదర్శి వి. రమేష్ నాయి, కోశాధికారి నరేష్ నాయి, కార్యనిర్వాహక అధ్యక్షులు కె.రవి నాయి, సంయుక్త కార్యదర్శి ఎం.శ్రీను నాయి, కె.వెంకటయ్య నాయి, ఉపాధ్యక్షులు ఎస్.పవన్ కుమార్ నాయి, సలహాదారులు కాశయ్య నాయి,నాగయ్య నాయి, కృష్ణనాయి తదితరులు పాల్గొన్నారు.

## పలు ఆలయాల్లో.. "ప్రత్యేక పూజలు"

**- నిర్వహించిన ఎమ్మెల్యే కేపి. వివేకానంద**





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 09, (తెలంగాణ కిరణం ప్రతినిధి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ లోని ఇందిరమ్మ కాలనీలో శ్రీ నడిగడ్డ నాగుల ఎల్లమ్మ నూతన విగ్రహా ఆలయ ధ్వజస్తంభం ప్రతిష్టా మహోత్సవం,భౌరంపేట్ లోని శ్రీ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి( భౌరమ్మగుడి ) ఆలయ ధ్వజస్తంభం మొదటి వార్షికోత్సవం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి. వివేకానంద.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భజరంగ్ దళ్ కొంపల్లి ఆధ్వర్యంలో ఉచిత ఆవుపాలు పంపణీ



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 09 (తెలంగాణ కిరణం ప్రతినిధి):** భజరంగ్ దళ్ కొంపల్లి ఆధ్వర్యంలో 9వ తేదీ శుక్రవారం ఉదయము 7.00 గంటలకు నాగుల పంచమి సందర్భంగా ఉమా మహేశ్వరీ ఆలయం (శివాలయం ) కొంపల్లి లో దాదాపుగా 100 మందికి ఉచిత ఆవుపాలు పంపణీ చేయడము జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రోగ్రామ్ కన్వీనర్ పడకంటి వెంకటేశము, సభ్యులు మనోజ్ కుమార్, నర్సింగ్ రావు, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో.. ద్వారంపూడి నాగిరెడ్డి దపతులచే బాల బాలికల సౌచాలయ నిర్మాణం





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 09 (తెలంగాణ కిరణం ప్రతినిధి)** :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130వ డివిజన్ పరిధిలోని సుభాష్ నగర్ఎం పీపీఎస్ స్కూ ల్ లో డివిజన్ జనరల్ సెక్రెటరీ ద్వారంపూడి నాగిరెడ్డి, కళ్యాణి దంపతులు సుమారు 6.5 లక్షల సొంత నిధులతో బాల బాలికల సౌచాలయ నిర్మించడం జరిగింది స్కూల్ కి సిసి కెమెరాలు అమర్చారు ఈ స్కూల్ హెచ్ఎం కి సౌచాలయానికి సంబంధించిన తాళం చేతులను ముఖ్యఅతిథులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత రెడ్డి అందించడం జరిగింది. ఇదే కార్యక్రమంలో సీసీ కెమెరాల ను జీడిమెట్ల సీ ఐ.జి. మల్లేష్ ప్రారంభించడం జరిగింది స్వచ్ఛదనం- పచ్చదనం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ నరసింహ, డివిజన్ అధ్యక్షులు సోమన్నాగారి శ్రీధర్ రెడ్డి మహిళా ప్రెసిడెంట్ దరిమి శెట్టి తులసి, డీసీసీ ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్, సుభాష్ నగర్ ఫేస్ 1 అధ్యక్షులు బిజిలి కృష్ణ, మొదలైన వారు మొక్కలు నాటి పచ్చదనం ప్రాముఖ్యత తెలియజేశారు ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతు సౌచాలయ నిర్మాణానికి ముందుకు వచ్చిన ద్వారంపూడి నాగిరెడ్డి దంపతులకు అభినందనలు తెలియజేశారు మిమ్మల్ని స్ఫూర్తిగా తీసుకుని ఇంకొంతమంది దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా మీ మీ కాలనీలోని సమస్యలను పరిష్కరించు కోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్స్ కాలనీ అసోసియేషన్ పెద్దలు నాగిరెడ్డి యూత్ మెంబర్స్ కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ సభ్యులు మొదలైన వారు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి సహకారంతో రెండవ డివిజన్లో విద్యుత్తు లైట్లు

**- విద్యుత్ లైట్లు అమార్చిన మునిసిపల్ సిబ్బందికి కృతజ్ఞతలు**

**- కాంగ్రెస్ పార్టీ రెండవ డివిజన్ ఇంచార్జి మడిపెల్లి మల్లేష్**



**(గోదావరిఖని) ఆగస్టు 9 తెలంగాణ కిరణం విలేకరి:** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని రెండోవ డివిజన్ భీమిని పట్నం, ఇందిరమ్మ కాలని,పీకే రామయ్యా కాలనిలో ప్రధాన కూడళ్లలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఎన్టీపీసీ సి ఎస్ ఆర్ వారి సహకారంతో విద్యుత్ లైట్లు అమర్చడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపెల్లి మల్లేష్ తెలిపారు. ,రెండోవ డివిజన్ ఇందిరమ్మ కాలనీ పీకే రామయ్య కాలనీ భీమునిపట్నంలో పిచ్చి చెట్లు పెరిగి విషపురుగులు పాములు తేళ్లు ఇంట్లోకి వస్తున్నాయని రాత్రి సమయంలో విద్యుత్ లైటు వెల్తురు లేక బయటకు వెళ్లాలంటే ప్రాణం గుప్పెట్లో పెట్టుకొని వెళ్లే పరిస్థితి ఉందని వార్డు ప్రజలు పడుతున్న సమస్యలు ఎమ్మెల్యే కి తెలుపగానే వెంటనే స్పందించి ఎన్టిపిసి సిఎస్ఆర్ వారికి ఆదేశాలు ఇవ్వగా ఎన్టీపీసీ సి ఎస్ ఆర్ మరియు రామగుండం మున్సిపల్ సిబ్బంది శుక్రవారం రోజున విద్యుత్ లైట్లు పెట్టడం జరిగిందని మడిపెల్లి మల్లేష్ తెలిపారు ఈసందర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి,పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ హర్ష కి, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ కి, మునిసిపల్ ఎలక్ట్రికల్ సిబ్బంది కి ,రెండోవ డివిజన్ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని డివిజన్ ఇంచార్జి మడిపెల్లి మల్లేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు పుల్లూరి నాగభూషణం, గోలివాడ మల్లేష్, పెనుగొండ తిరుపతి, వెంకట్,అభి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్సీపీ పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయం ప్రారంభం



**(గోదావరిఖని) ఆగస్టు 9 తెలంగాణ కిరణం విలేకరి:** స్థానిక గోదావరిఖని పట్టణంలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ, ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయాన్ని శుక్రవారం ఉదయం ప్రారంభించారు. ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మొదటగా పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం పార్టీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ " తెలంగాణ రాష్ట్రంలో అతిముఖ్యమైన పారిశ్రామిక ప్రాంతం రామగుండం నియోజకవర్గమని, ఉత్తర తెలంగాణ కు రామగుండం గుండెకాయ వంటిదని, అందుకే నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయాన్ని రామగుండం నియోజకవర్గంలోని గోదావరిఖని పట్టణంలో ప్రారంభించడం జరిగిందని, రాబోవు కాలంలో ఎన్సీపీ పార్టీని గ్రామగ్రామాన, వాడ వాడకు విస్తరిస్తామని, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో ఎన్సీపీ పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని " అన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ కు, జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర లకు, సంకె రాజేష్, కవ్వంపల్లి స్వామిలకు పూల మాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ పార్టీ నాయకులు చెన్నూరి నాగరాజు, సయ్యద్ ముజాహిద్, గొల్లపల్లి రాజు, కోట శ్రీనివాస్, పొన్నం రజిత, మేకల రాజేశ్వరి, అర్కుటి పద్మ, నూన్ కనకలక్ష్మి, గుంటి జయలతో పాటు మహిళలు, ఎన్సీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా.. నాగపంచమి వేడుకలు



**(గోదావరిఖని) ఆగస్టు 9 తెలంగాణ కిరణం విలేకరి:** గోదావరిఖని పట్టణంలో శుక్రవారం నాగపంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రావణమాసం మొదటి శుక్రవారం అందులోనూ నాగపంచమి కావడంతో మహిళలు ప్రాతఃకాలం నుండే గోదావరిఖని శ్రీ కోదండ రామాలయం, ఎన్టీపీసీ చిలుకలయ్య గుడిలోని నాగుల పుట్టలో మహిళలు పాలను పోస్తూ ఉండడం కనవచ్చింది. నాగపంచమి రోజున పుట్టకు పాలుపోయడం అనేది అనాదిగా వస్తూ ఉండడంతో మహిళలు పెద్దల ఆచారాలను పాటిస్తూ నాగుల పుట్టకు పాలుపోస్తూ తమ కుటుంబాన్ని చల్లగా చూగలని నాగదేవతను వేడుకున్నారు. పుట్టకు పాలుపోసిన అనంతరం దేవాలయాలను దర్శించుకొని మహిళలు ప్రత్యేక పూజలు చేసి,ఆలయ పూజరుల ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఖని శ్రీ కోదండ రామాలయం ప్రదాన అర్చకులు మధుసూదన చార్యులు మాట్లాడుతూ శ్రావణమాసంలో నాగపంచమి రావడం అందులోనూ చాలా విశిష్టత గలిగిన రోజు కావడంతో మహిళలు నాగదేవత పుట్టలో పాలుపోయడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 4 గంటల నుండే మహిళలు అధికంగా రావడం పుట్టలో పాలుపోయడం జరుగుతుందని తెలిపారు. శ్రావణ మొదటి శుక్రవారం నాగులపంచమి రావడం ఈదినం మంచి శుభదినం అని అన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవ వేడుకలు



**(గోదావరిఖని) ఆగస్టు 9 తెలంగాణ కిరణం విలేకరి:** న్యూ పోరట్ పల్లిలో నివసిస్తున్న ఆదివాసులకు ప్రభుత్వ పరంగా అందాల్సిన పథకాలు, లోన్స్ ను అందించాలని తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు సోయం జనార్ధన్,ఆదివాసీ సంఘం గ్రామ పటేల్ ఆత్రం చంద్రయ్య, ఆదివాసీ సంఘం గౌరవ అధ్యక్షులు ఆత్రం భూమయ్య డిమాండ్ చేశారు. రామగుండం కార్పొరేషన్ మూడో డివిజన్ న్యూ పోరట్ పల్లిలో అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు న్యూ పోరట్ పల్లి లో ఆదివాసులు కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాల వేసి జెండా ఆవిష్కరించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నాయి తప్పా తమ ఆదివాసుల బతుకులు మాత్రం ఊరి చివరగా అలాగే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత 30 సంవత్సరాలుగా ఎందరో ఎమ్మెల్యే లు మారారని అందరూ తమకు అండగా ఉంటామని, ప్రభుత్వ పరంగా అన్ని పథకాలు అందేలా చూస్తామని, ఆర్థికంగా ఆదుకుంటామని చెప్పడం తప్పా ఎవ్వరూ ఆదివాసులకు చేసింది ఏమీలేదని అన్నారు. ఆర్థికంగా, విద్య, వైద్యం పరంగా అన్నింటికీ వెనుకబడి ఉన్న తమను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అయినా ఆదుకోవా లని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసీల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు ఆత్రం రమేష్, గుర్రాల సమ్మయ్య, ఆత్రం శంకర్ , కుర్సే నంద స్వామి, ఆత్రం లక్ష్మీ నరసింహ, కురిసెంగ నారాయణ, ఆత్రం సాయి కేదాస్, సోయం శ్రీనివాస్, మహిళలు పాల్గొన్నారు.

## 20 డివిజన్‌ను పట్టించుకోని మున్సిపల్ అధికారులు

**- మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో 20వ డివిజన్ అంధకారం**

**- వీధిలైట్లు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న డివిజన్ ప్రజలు**

**- కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ నిరసన**



**(గోదావరిఖని) ఆగస్టు 9 తెలంగాణ కిరణం విలేకరి:** రామగుండం 20వ డివిజన్లొ మరియు పట్టణంలొ స్ట్రీట్ లైట్స్ సరిగా వెలగడం లేదని, అధికారుల నిర్లక్ష్యంపై మున్సిపల్ ఆఫీస్ ముందు నిరసన తెలిపిన కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్. ఈ సంధర్భంగా కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతు " మౌళిక సదుపాయలపై కార్పోరేటర్లు ఈ విధంగా నిరసన తెల్పుల్సి వస్తుంది. ఇది సిగ్గుపడాల్సిన విషయం. 20వ డివిజన్లొ దాదాపుగా అన్ని వాడలలొ స్ట్రీట్ లైట్స్ సరిగా వెలగడం లేదు. నెలలు దాటిన రిపేరులు చేయకపోవడం పై ఇక విసుగొచ్చి నిరసన తెలుపుతున్నాము. ఎలక్ట్రికల్ అధికారులెవరు సరిగా స్పందించరు. కేవలం మా డివిజన్ లొ కాకుండ రామగుండం పట్టణం ప్రధాన వీధులలొ కూడ స్ట్రీట్ లైట్స్ వెలగడం లేదు. అసలే వర్షాకాలం పాములు, విష పురుగులు తిరుగుతుంటాయి. ప్రజలకు ప్రమాదకరమైన సమస్యలు ఎదురు అవుతున్నాయి. ప్రతి రోజు స్ట్రీట్స్ లైట్స్ కాంప్లేంట్స్ చేస్తున్నారు. ఇది పూర్తిగా అధికారుల అలసత్వానికి నిదర్శనం. ప్రజలకి కనీస వసతుల కల్పన లొ విఫలం అవుతున్న అధికారుల తీరు పై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలి. వెంటనే స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయండి. లేదంటె కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తాము. లేదా లోకాయుక్త లొ కేసు వేస్తాము. ప్రజలకు సేవలందించె విషయంలొ, మౌళిక సదుపాయల కల్పనలొ తగ్గెది లేదు. రాజీపడెది లేదు." అన్నారు.

## సుధాకర్‌ని పరామర్శించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



జోగులాంబ గద్వాల ప్రతినిధి, ఆగస్టు 9, (తెలంగాణ కిరణం) : అలంపూర్ నియోజక వర్గంలోని అయిజ పట్టణానికి చెందిన సుధాకర్ కి యాక్సిడెంట్ జరిగిన విషయం తెలుసుకున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు శుక్రవారం కర్నూల్ లోని రేణుక హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు. అలాగే మనోధైర్యం నింపి వైద్యులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఎమ్మెల్యేతో పాటు మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు గోపాల్, పుల్లూరు రఘురెడ్డి, శేఖర్ తదితరులు ఉన్నారు.

# ఊపిరి ఉన్నంతవరకు పేద ప్రజలకు సేవ చేస్తా

**- సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్**

**- ఘనంగా తబితాశ్రమ చిన్నారుల మధ్య నగేష్ జన్మదిన వేడుకలు**

**- పలు సేవా కార్యక్రమాలను చేపట్టిన సమతా సైనిక దళ్ నాయకులు**

**(గోదావరిఖని) ఆగస్టు 9 తెలంగాణ కిరణం విలేకరి:** ఊపిరి ఉన్నంత వరకు పేద ప్రజలకు సేవ చేస్తానని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. ఈ మేరకు నగేష్ 42వ జన్మదిన దినాన్ని పురస్కరించుకొని సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్ ఎన్టిపిసి పట్టణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా రామగుండం పట్టణంలోని తబిత ఆశ్రమంలోని చిన్నారుల మధ్య కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.అనంతరం ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు యూనిఫాంలు అందజేశారు. అనంతరం వారు నగేష్-ప్రమీల దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగేష్ బర్త్డే సందర్భంగా చిన్నారుల అవసరాలను గుర్తించి తమ వంతు సహాయం అందించడం గొప్ప విషయం అన్నారు. తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడి మడుగుల మల్లన్న మాట్లాడుతూ ఎవరైనా ఆపదలో ఉన్నారని తెలియచేస్తే చాలు వెంటనే అక్కడికి చేరుకొని ఆ కుటుంబాలకు వారి సహాయ సహకారాలు అందజేయడం దుర్గం నగేష్ గొప్ప మనసుకు నిదర్శనం అన్నారు. కుల మత వర్గ బేధం లేకుండా, పేద కుటుంబాలకు, అనాథలకు ఆపదలో ఉన్న వారికి వృద్ధులకు ఆపద ఉందని తెలిస్తే చాలు వెనకముందు ఆలోచించకుండా సహాయం చేసే ఉన్నతమైన వ్యక్తి అని ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నందుకు వారికి, వారి సమతా ఫౌండేషన్ కు, వారి సభ్యులకు అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. దుర్గం నగేష్ భవిష్యత్తులో ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో, పదికాలాలపాటు చల్లగా ఉంటూ ఎల్లప్పుడూ ప్రజా సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం నగేష్ మాట్లాడుతూ తబిత ఆశ్రమ నిర్వాహకుల సేవలు అభినందనీయమన్నారు . ఎంతో ఓపికతో చిన్నారులను ప్రేమగా చూసుకుంటున్నారని తెలిపారు .ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా అనాథలకు నిరుపేదలకు, వికలాంగులకు వృద్ధులకు సహాయం అందించాలన్నారు. తన పుట్టినరోజు వేడుకలు వీరి మధ్యన జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరు జరుపుకునే శుభకార్యాలను ఇలాంటి ఆశ్రమాల్లో జరుపుకొని తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమత సైనిక దళ్ , సమతా ఫౌండేషన్ సభ్యులు చీమల ఆనంద్, చిదురు వసంతరావు, మధుర వేణి మధు, దొడ్డే శ్రీనివాస వర్మ, పుట్ట సుధాకర్, కుమ్మరి యువరాజ్, గన్న మహేష్, రాకం శ్రీనివాస్, జిమ్మిడి అశోక్, చందనగిరి కుమార్, ఆత్రం హరీష్, బోర్లకుంట శివ, నేతకాని సంఘం నాయకులు సప్పిడి శ్రీనివాసరావు, కామర ప్రకాష్ , కుమ్మరి మల్లేష్, తబితాశ్రమ పిల్లలు తదితరులు పాల్గొన్నారు. రామగుండం మూడో డివిజన్ జంగాలపల్లి గ్రామంలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో సమతా ఫౌండేషన్ సభ్యుడు సమ్మయ్య అధ్యక్షతన తుర్క హన్మంతు, సతీష్, శ్రీనివాస్, రెడ్డి,గుంజి సమ్మయ్య లు కేక్ కట్ చేసి దుర్గం నగేష్ కి శుభాకాంక్షలు తెలిపారు. రామగుండం నాలుగో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేపించి, కాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరాంపూర్ సమతా ఫౌండేషన్ సభ్యుడు దుర్గం వెంకటస్వామి,మమత, స్వప్న, ఐశ్వర్య ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మొక్కలు పంపిణీ చేశారు.



## కళాకార్ సేవారత్న, ఉత్తమ జర్నలిస్టు పురస్కారాలు అందించిన ఎస్ ఎల్ వి సంస్థ





**యాదాద్రి భువనగిరి, ఆగస్టు, 09(తెలంగాణ కిరణం ప్రతినిధి):** ఎస్ ఎల్ పి సంస్థ అందించే ,కళాకార్, సేవా రత్న పురస్కారానికి యాదాద్రి భువనగిరి జిల్లా నుండి, ఆలేరు నవతెలంగాణ తెలుగు దినపత్రిక రిపోర్టర్ యేలుగల కుమార స్వామి, క్రైమ్ మిర్రర్ చింతకింది వెంకటేశ్వర్లు, టి ఆర్ 9 నుండి బైరి విశ్వనాథం, సామాజిక సేవా కార్యకర్తగా కొడారి వెంకటేశ్ లను ఎంపిక చేశారు. వీరికి బుధవారం హైదరాబాద్ , చిక్కడపల్లి లోని త్యాగరాయ గాన సభలో, మహిళా సహకార అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ బండ్రు శోభా రాణి, ప్రజా యుద్ధనౌక కవి, రచయిత, గాయకుడు , ఏపూరి సోమన్న, ఎల్ వి సేవా వేదిక చైర్మన్ ఎల్. వి కుమార్, హైకోర్టు అడ్వకేట్ రాపోలు ప్రభాకర్,ఐ వి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల్ శ్రీనివాస్ ల చేతుల మీదుగా ఉత్తమ జర్నలిస్ట్, సామాజిక సేవ పురస్కారాన్ని" ప్రశంసాపత్రాన్ని అధ్యక్షులు ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ జర్నలిస్ట్ పురస్కారం ద్వారా బాధ్యత మరింతగా పెరిగిందన్నారు. అవార్డుల పురస్కార కార్యక్రమం లో ఎస్ ఎల్ పి ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న, ఎస్ జె ఆర్ ఫౌండేషన్ చైర్మన్ లు సామ శ్రీధర్ ,పంజాల వెంకట్ గౌడ్, తెలంగాణ మహిళా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగపురం పద్మ, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్యస్వామి, ఐ. వి. ఎఫ్. జిల్లా అధ్యక్షులు కుక్కటపు చంద్రశేఖర్ తో రాష్ట్రవ్యాప్తంగా వివిధ విభాగాలలో ఎంపికైన పలువురు, ప్రముఖులు, పురస్కారాలు అందుకున్న వారిలో ఉన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో.. "తల్లిపాల వారోత్సవాలు"

**- ఘనంగా శ్రీమంతాలు, అక్షరాభ్యాసం, అన్నప్రసాన వేడుకలు**



**(గోదావరిఖని) ఆగస్టు 9 తెలంగాణ కిరణం విలేఖరి:** పెద్దపల్లి జిల్లాలోని రామగుండం మండలంలోని జవహర్ నగర్, భారతీ యుత్ నందు ఐ సి డి ఎస్ వారి అద్వార్యం లో జరిగిన తల్లి పాల వారో త్సవాలకార్య క్రమం లో పెద్దపల్లి జిల్లా మహిళా సాదికరిత కేంద్రం ఆవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందిఈ క్రార్యక్రమం లో జవహర్ నగర్ సెక్టర్ సూపర్ వైసర్ శీరీన్ మాట్లాడుతూ.. తల్లి పాల గొప్పతనం, ఉపయోగం గురించి మాట్లాడారు. అనంతరం మంథని ప్రాజెక్ట్ ఇంచార్జ్ సి డి పి ఓ: పుష్ప లత మాట్లాడుతూ పిల్లలకు ఆరు నెలల వరకు తల్లి పాలు తప్ప ఏలాంటి పానీయలు పెట్టకుడదని, ఆరు నెలల తర్వాత అదనపు ఆహారం తో పాటు తల్లి పాలు రెండు ఏండ్ల వరకు పట్టించాలని చెప్పారు. ఈ కార్యకారమం లో జిల్లా మహిళా సాదికరిత కేంద్ర కో ఆర్డినేటర్ దయ అరుణ మాట్లాడుతూ.. మహిళలలో వస్తున్నా రకరకాల వ్యాదుల గురించి, రుతుక్రమము, మెన్స్ట్రాల్ కప్ ఉపయోగం, వినియోగం,మరియు కవ్మార దశ యువతులకు, క్లాత్ ప్యాడ్ ప్రముఖ్యాత గురించి మరియు వ్యక్తి గత పరి శుభ్రత గురించి మాట్లాడారు. అనతరం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న మాట్లాడుతూ.. తల్లి పాల గొప్పతనం గురించి మాట్లాడుతూ ఆరు నెలల వరకు తప్పనిసరి తల్లి పాలు పట్టించాలని, ముర్రు పాలు పట్టించుతే పిల్లలకు రోగ నిరోదక శక్తి పెరుగుతుందని, అంగన్వాడి కేంద్రం అంటె మహిళలకు పుట్టినిళ్లు తో సమానమని,అంగన్వాడి లో గర్బవతులకు పోషకాహారం, మరియు పిల్లలకు అన్నప్రాసనం, అక్షరాబ్యాసం వంటి ఎన్నో శుభ కార్యాలు చేపడుతుందని, వివరించారు. ఆడపిల్లలపట్ల వివక్షత చూపవద్దని, ముందస్తు గర్భ లింగ నిర్ధారణ నివారణ చట్టం పి సి పి ఎం డి టీ గురించి వివరించారు అడపిల్లలను చదివిస్తే మంచి ఉన్నత స్తాయిలో ఉంటారాని వారికోసం కేంద్ర రాష్ట్ర పాతకాలు ఉన్నాయని ప్రతి ఆడపిల్లల తలి దండ్రులు సుకన్య సంవృది యోజన పతకం వినియోగించు కోవలని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైసర్: శీరీన్, మంథని ఇంచార్జ్ సి డి పి ఓ: యు. పుష్ప లత,కార్పోరేటర్లు: ముస్తాపా,తేజస్వీని, జెడ్. పి .హెచ్ .ఎస్ హెడ్ మాస్టర్: తులసి, ఎ ఎన్ ఎం: విజయ స్వర్ణ, అంగన్వాడి టీచర్స్: బి. సుజాత, అనిత, పద్మ, ఆయలు, ఆశవర్కర్స్ పాల్గొన్నారు.

## నేటి నుంచే నాగార్జున సాగర్‌లో క్యాట్ -కో దశాబ్ది ఉత్సవాలు

**- విజయవంతం చేయాలి**

**- వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్**



**యాదాద్రి భువనగిరి, ఆగస్టు 09, (తెలంగాణ కిరణం ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర వినియోగ దారుల సంఘాల సమాఖ్య (క్యాట్ కో ) పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఆగస్టు 10, 11, తేదీల్లో నలగొండ జిల్లా నాగార్జునసాగర్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించే వర్క్ షాప్ ను విజయవంతం చేయాలని వినియోగదారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ కోరారు. శుక్రవారం ఆయనవిలేఖరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, రాష్ట్రంలోని వివిధ వినియోగదారుల సంఘాల ప్రతినిధులు, నూతనంగా వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేయాలనుకునే వారు హాజరగుతారని ఆయన అన్నారు. రెండు రోజులపాటు జరిగే వర్క్ షాప్ లో "నూతన వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం -2019", ఆహార భద్రత చట్టం, తూనికల కొలతల శాఖలో వచ్చినటువంటి మార్పులు- చేర్పులు, ఐఎస్ఐ, బిఐఎస్ , హాల్ మార్క్, ఆగ్ మార్క్, సిల్క్ మార్క్, తదితర నాణ్యతా ప్రమాణాల చిహ్నాల గురించి, రేర (రియల్ ఎస్టేట్ రెగ్యులేషన్ యాక్ట్) , సంబంధిత శాఖల అధికారులు వివరిస్తారని ఆయన తెలిపారు. వినియోగదారుల హక్కులు, బాధ్యతలు, వినియోగదారుల సమస్యలు, పరిష్కార మార్గాలు అనే అంశంపై కూడా సమావేశంలో చర్చిస్తారని ఆయన అన్నారు. ఈ సమావేశానికి హాజరయ్యే వారు, ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన కోరారు. వివరాలకు సెల్ నెంబర్ : 9440134610.9059188199 లను సంప్రదించాలని ఆయన కోరారు.

## నేడు జమ్మికుంటలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**- పట్టణ ఏఈ సురేష్**



**జమ్మికుంట, ఆగస్టు 09 (తెలంగాణ కిరణం విలేఖరి) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో, రెండో శనివారం సందర్భంగా, ఉదయం 10:30 నుండి 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, పట్టణ ఏఈ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కె.వి. మాచనపల్లి సబ్ స్టేషన్ లో నిర్వహణ పనుల వలన, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన తెలిపారు. నేడు విద్యుత్తు అంతరాయం ఉండే ప్రాంతాలు మోతుకులగూడెం, మారుతి నగర్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, దుర్గా కాలనీ, అంబేద్కర్ కాలనీ, పాత మార్కెట్ ఏరియా, మసీదు ప్రాంతం, మాచినపల్లి గ్రామం, మోత్కులగూడెం ఇండస్ట్రియల్ ఏరియా లో విద్యుత్ సరఫరా ఉండదని, ఈ అసౌకర్యానికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## కబ్జా భూమిపై ఆఫీసర్ల సర్వే



జమ్మికుంట, ఆగస్టు 09 (తెలంగాణ కిరణం విలేఖరి) : జమ్మికుంట పట్టణంలోని, పాత మున్సిపల్ ఆఫీసు సమీపంలో ఉన్న సర్వే నం.467లో గల ప్రభుత్వ భూమిని, కొంతమంది ఆక్రమించుకొని, ప్రహరీ గోడ నిర్మించిన ఘటన పై అధికారులు కదిలారు. శుక్రవారం రోజున, జమ్మికుంట తహశీల్దారు జి. రమేష్ బాబు ఆధ్వర్యంలో, డివిజన్ డీఐ ఫయాక్ అలీ, జమ్మికుంట సర్వేయర్ మనోజ్ తోపాటు, పలువురు సిబ్బంది స్థలాన్ని సర్వే చేయడానికి వెళ్లారు. గత కొద్దిరోజులుగా, వివిధ దినపత్రికల్లో వస్తున్న వార్తలతో పాటు, పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త గుర్రపు మహేందర్ గౌడ్, తహశీల్దార్ కు ఈ స్థలం పై ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో, సర్వేకు అధికార యంత్రాంగం వచ్చింది. అధికారులు సర్వేకు ప్రయత్నం చేయగా, కొంతమంది ఆ ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. దీనితో అధికారులు వారి పై సీరియస్ అయ్యారు. తమ విధులకు ఆటంకం కలిగించవద్దని, ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని, అధికారులు వారికి తెలిపారు. ఈ స్థలం విషయంలో మధ్యవర్తిత్వం వహిస్తున్న కొంతమంది వ్యక్తులు, తహశీల్దారు ను కలిసి, 10 రోజుల సమయం ఇవ్వాలని, స్థల యజమాని వస్తారని అడిగారు. దాంతో తహశీల్దారు వారికి పది రోజుల సమయం ఇచ్చారు. రెండు రోజుల్లో స్థల యజమానులకు నోటీసులు జారీ చేస్తామని వెల్లడించారు. అధికారులు ఓ వైపు స్థల విషయమై మాట్లాడుతుండగానే, కొందరు వార్తలు రాస్తున్న జర్నలిస్టుల పై బూతుపురాణం మొదలుపెట్టారు. ప్రభుత్వ భూమి కబ్జా పై వరుస కథనాలు రాస్తున్న పాత్రికేయులను దూషించడం సరికాదని, వారిని తిట్టడం హేయమని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

జమ్మికుంట, ఆగస్టు 09 (తెలంగాణ కిరణం విలేఖరి) : శుక్రవారం రోజున ఉదయం 08:30 ఎ ఎసై వెంకటేశ్వర్లు తన సిబ్బందితో జమ్మికుంటలో పెట్రోలింగ్ చేస్తుండగా, కొత్తపల్లి చౌరస్తా లో రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టుకోగ, అట్టి ట్రాక్టర్లకు ఇసుక తరలించడనికి ఎలాంటి అనుమతి పత్రాలు లేనందున, పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్ళి, కేసు నమోదు చేయనైనది. డ్రైవర్ మరియు ఓనర్ పేర్లు గాదె మల్లేష్ తండ్రి కనుకయ్య గంద్రపల్లి గ్రామం, గాజే సురేష్ తండ్రి రాజయ్య తనుగుల గ్రామం లపై కేసు నమోదు చేయడం జరిగింది అని జమ్మికుంట పట్టణ సీఐ వరంగంటి రవి తెలిపారు.

## దొడ్డే పోచమ్మ పార్థివ దేహానికి ఘన నివాళి అర్పించిన సామాజిక కార్యకర్త "ప్రభు"





**జమ్మికుంట, ఆగస్టు 09 (తెలంగాణ కిరణం విలేఖరి) :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని. ఆబాది జమ్మికుంటకు చెందిన 95 సంవత్సరాల వృద్ధురాలు దొడ్డే పోచమ్మ, గురువారం రోజున రాత్రి అనారోగ్యంతో మృతి చెందగా, విషయం తెలుసుకున్న సామాజిక కార్యకర్త అంబాల ప్రభాకర్ (ప్రభు), శుక్రవారం రోజున దొడ్డె పోచమ్మ పార్థివ దేహానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం అంతక్రీయలలో పాల్గొని పాడే మోశారు. ఈ కార్ర్యమంలో, అంబాల రజనీ కాంత్, కొలుగూరి రమేష్, శ్రీనివాస్ కిరణ్, రమేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీకి పునాది వంటిది

**- ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలి**

**- యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్**



**ధర్మపురి, ఆగస్టు09(తెలంగాణ కిరణం విలేఖరి):** యువజన కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ కి పునాది వంటిది అని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్ అభివర్ణిం చారు.శుక్రవారం అఖిల భారత యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ధర్మపురి పట్టణంలోని స్థానిక నంది విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఆవిర్భావ వేడుకల్లో లక్ష్మణ్ కుమార్ పాల్గొని యూత్ కాంగ్రెస్ జెండా ఆవిష్కరిం చారు .ఈ సంధర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు సంఘనబట్ల దినేష్,వేముల రాజేష్,సింహారాజు ప్రసాద్,రందేని. మొగిలి,జె.సుముఖ్,ఆసెట్టి శ్రీనివాస్, చిపిరిశెట్టి రాజేష్,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాయ్స్ హై స్కూల్‌లో స్వచ్ఛదనం-పచ్చదనం" కార్యక్రమం నిర్వహణ





జమ్మికుంట, ఆగస్టు 09 (తెలంగాణ కిరణం విలేఖరి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా, ప్రతి ఒకరు విధిగా వారి ఇంటి పరిసరాలలో మొక్కలు నాటి, పరిరక్షించి, పర్యావరణాన్ని కాపాడాలని, మున్సిపల్ ఛైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం రోజున, మంగళవారం రోజున, డ్రై డే గా నిర్వహించి, నిల్వ ఉన్న నీటిని తొలగించాలని అన్నారు.

నీరు నిల్వ ఉన్న చోట తోక పురుగులు తాయారు అయి, వాటి ద్వారా డెంగ్యూ, మలేరియా దోమలు వృద్ధి చెందుతుయని, ఈ దోమలు మధ్యాహ్నం కుట్టడం వల్ల డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాలు వస్తాయని అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం రోజున, బాయ్స్ హై స్కూల్ లో 320 మొక్కలు నాటినారు. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ మేనేజర్ జీ. రాజిరెడ్డి, కౌన్సిలర్లు, పొనగంటి రాము, దయ్యాలా శ్రీనివాస్, మరపల్లి బిక్షపతి, రావికంటి రాజు, పాత్కాల రమేష్, కుతడి రాజయ్య, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, సానిటరీ ఇన్ స్పెక్టర్ సదానందం, వార్డ్ ఆఫీసర్స్, మెప్మా సి ఎల్ ఆర్పీలు, ఏఎన్ఎంలు, ఆర్పీలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# నా భర్త "ఆచూకీ" తెలియజేయండి

## - వేడుకుంటున్న ధీనురాలు



హుజురాబాద్, ఆగస్టు 09 (తెలంగాణ కిరణం విలేఖరి) : అసలే రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబం వీరిది. ఇంటికి పెద్ద దిక్కు అయిన తన భర్త, నెల రోజులకు పైగా కనిపించకుండా పోవడంతో, కంటి మీద కునుకు లేకుండా ఎప్పుడు వస్తాడోనని, ఏమి వినాల్సి వస్తుందోనని ఆందోళనతో కన్నీరు మున్నీరుగా విలపిస్తుంది ఈ అభాగ్యురాలు. వివరాలలోకి వెళితే, హుజురాబాద్ పట్టణం, కుమ్మరి వాడకు చెందిన మోతే రమ్య (28) తన భర్త మోతే రఘుపతి (33) గత నెల మూడున సెంట్రింగ్ పని వెతుకుంటానని ఇంట్లో చెప్పి, సైదాపూర్ మండలం రాయికల్ గ్రామానికి వెళ్ళాడు. రాత్రి వరకు రాకపోవడంతో, ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు, అంతట వెతికారు. అతని ఆచూకీ లభించలేదు. మరునాడు అదే రాయికల్ గ్రామ చెరువు కట్ట వద్ద మోతే రఘుపతి తీసుకుపోయిన ద్విచక్ర వాహనం కనపడింది. కానీ వ్యక్తి కనిపించలేదు. ఆ గ్రామంతో పాటు, చుట్టుపక్కల గ్రామాల బంధువులు, తెలిసిన మిత్రుల వద్ద ఎంత వెతికిన అతని ఆచూకీ లభించలేదు. దీంతో ఐదో తారీఖు నాడు సైదాపూర్ పోలీస్ స్టేషన్లో మోతె రఘుపతి కనిపించడం లేదని అతని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న సైదాపూర్ పోలీసులు, విచారణ జరుగుతుండగా, నాటి నుండి నేటి వరకు రఘుపతి ఆచూకీ లభించకపోవడంతో, రోజురోజుకు అతని భార్య మోతే రమ్య, అతని కుమారులు వరుణ్ తేజ్ (6) రిషిక్ (4) తీవ్ర బెంగ పెట్టుకొని ఆందోళన చెందుతున్నారు. అయితే రఘుపతి అప్పుడప్పుడు చలి తీవ్రతకు మతిస్థిమితం తప్పి, దారి తప్పుతాడని ఆ విధంగా దారి తప్పి వెళ్లి ఉంటాడని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. కొన్ని రోజుల క్రితం చిగురుమామిడి మండలం, సుందరగిరిలో కనిపించాడని, మరో రెండు రోజుల తర్వాత రేకొండ గ్రామంలో కనిపించాడని స్థానికులు, వీరి బంధువులకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. సమాచారం మేరకు ఆయా ప్రాంతాల వెతికినప్పటికీ, రఘుపతి ఆచూకీ లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అతడు వెళ్లేటప్పుడు బ్లూ కలర్ షర్టు, నైట్ ప్యాంటు ధరించాడని, 5.7 సెంటీమీటర్లు హైటు, చామనచయ కలర్ లో రఘుపతి ఉంటాడన్నారు. ఇంట్లో నుండి వెళ్లే ముందు 10 రోజుల క్రితం గుండు చేయించుకున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మంచం పట్టిన తండ్రి, వృద్ధురాలైన తల్లి, చిన్నపిల్లలు కలిగిన రఘుపతి ని, ఎవరైనా గుర్తించినట్లయితే, స్థానిక సైదాపూర్ పోలీసులకు గాని, తమ కుటుంబ సభ్యులకు గానీ సమాచారం ఇవ్వాలని మోతే రమ్య వేడుకున్నారు.

కుటుంబానికి పెద్ద దిక్కు అయిన మోతే రఘుపతి కనిపించకుండా పోవడంతో, ప్రతి రోజు అతని కోసం కన్నీరు మునీరుగా భార్యా, పిల్లలతో పాటు తల్లిదండ్రులు, అన్నదమ్ములు రోదిస్తూ ఆవేదన, ఆందోళన చెందుతున్నారు. ఎవరైనా రఘుపతిని గుర్తించినట్లయితే తమకు అప్పగిస్తే తగిన ప్రోత్సాహం అందిస్తామని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

# ఎలక్ట్రికల్ బైక్ షోరూం ప్రారంభించిన ప్రణవ్

**- ఎలక్ట్రిక్ బైక్ ల వల్ల కాలుష్యాన్ని నివారించవచ్చు - రానున్న రోజుల్లో మన ప్రాంతంలో బైక్ ఫ్యాక్టరీ నెలకొల్పే అవకాశం**

**- హుజురాబాద్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్**





**జమ్మికుంట, ఆగస్టు 09 (తెలంగాణ కిరణం విలేఖరి) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని, కొత్తపల్లిలో, జేఎస్-ఈ-బైక్స్ ఈవి నూతనంగా ఏర్పాటు చేసిన ఎలక్ట్రిక్ బైక్ షోరూంను, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్, శుక్రవారం రోజున తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, ఎలక్ట్రిక్ బైక్ ల వాడకం వల్ల, అతి ప్రమాదకరమైన కాలుష్యాన్ని నివారించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్న వేళ్ళ ప్రజలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, అందువల్ల వాహనదారులు ఎలక్ట్రిక్ బైక్ ల వైపు దృష్టి సారించవలసిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ బైకులను విరివిగా ప్రతి ఒక్కరు వాడినట్లయితే, పెట్రోల్, డీజిల్ వంటి ఇబ్బందులు ఉండబోవని, అలాగే ప్రతి ఒక్కరూ కాలుష్యాన్ని నియంత్రించడానికి దోహద పడినట్లు అవుతుందని ప్రణవ్ అన్నారు. రానున్న రోజులలో హుజురాబాద్ ప్రాంతంలోనే ఎలక్ట్రిక్ బైక్ లను తయారు చేసే ఫ్యాక్టరీని నెలకొల్పే అవకాశం ఉన్నట్లు షోరూం నిర్వాహకులు తనకు చెప్పడం జరిగిందని, ఫ్యాక్టరీ నిర్మాణం జరిగితే మన ప్రాంతానికి చెందిన ఎంతోమందికి ఉపాధి అవకాశాలు లభించడానికి ఆస్కారం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఒక్క హుజురాబాద్ ప్రాంతంలోనే ఎలక్ట్రిక్ బైక్ లకు సంబంధించిన ఎనిమిది డీలర్ షిప్ లు ఈ ప్రాంతానికే ఇవ్వబోతున్నట్లు నిర్వాహకులు తెలపడం ఆనందదాయకంగా ఉందని, ప్రస్తుతానికి 8 మోడల్స్ అందుబాటులో ఉన్నట్లు వారు చెప్పారని, ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, నూతన టెక్నాలజీతో రూపొందించబడిన ఈ ఎలక్ట్రిక్ బైకులను, ఒకే ఒక చార్జింగ్ తో రికార్డు స్థాయిలో 300 కిలోమీటర్ల వరకు ప్రయాణించే అవకాశం ఉండడం చాలా గొప్ప విషయమని ఆయన కొనియాడారు.

మన హుజురాబాద్ కు సమీపంలోనే ఉన్నటువంటి హుస్నాబాద్ నియోజకవర్గంలోని, ఈ షో రూమ్ కు సంబంధించిన హెడ్ ఆఫీస్ ను నెలకొల్పడం వల్ల అందరికీ ఉపయోగపడుతుందని ప్రణవ్ పేర్కొన్నారు. తన చేతుల మీదుగా ఈ షో రూమ్ లో ప్రారంభింప చేయడం పట్ల ప్రోప్రైటర్లు జానీ, శంకర్, తిరుపతి తదితరులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. జమ్మికుంట లో నెలకొల్పిన ఎలక్ట్రిక్ బైక్ షోరూంను సందర్శించి, అందుబాటులో ఉన్న ఎనిమిది మోడల్స్ లలో తమకు నచ్చిన వాటిని కొనుగోలు చేయడానికి ముందుకు రావలసిందిగా ప్రణవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ స్కూటీ నడిపిన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఘనంగా యూత్ కాంగ్రెస్
# 64వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు

**- యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్య నిర్వహణ అధ్యక్షులు మొహమ్మద్ సజ్జద్**





జమ్మికుంట, ఆగస్టు 09 (తెలంగాణ కిరణం విలేఖరి) : జమ్మికుంట పట్టణం గాంధీ చౌరస్తా వద్ద, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో, యూత్ కాంగ్రెస్ 64వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను, జెండా ఆవిష్కరణ చేసిన యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ కార్యనిర్వాహక అధ్యక్షులు సజ్జద్ మొహమ్మద్. అనంతరం ఎన్ ఎస్ యూ ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వై థామస్ కేక్ కట్ చేసి, స్వీట్లు అరటి పండ్లు పంపిణీ చేయడం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, యూత్ కాంగ్రెస్ భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించినటువంటి అనేకమంది యువత, అంతా కూడా యూత్ కాంగ్రెస్ చేసినటువంటి ఉద్యమంలో, అనేక మంది మహానేత లు ఎందరో తయారై, దేశానికి అందించిన యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులుగా దేశానికి సేవ చేసిన సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, దేశ సేవలో అనేక మందిని అందించిన యూత్ కాంగ్రెస్ లో నేడు పని చేయడం చాలా గర్వాంగా ఉంది. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువత పైన తీసుకున్నటువంటి నిర్ణయాలను తూచా తప్పకుండా అమలు పరచడంలో, యూత్ కాంగ్రెస్ ముందు ఉంటుందని, అదేవిధంగా దేశంలో ఎక్కడా లేని విధంగా నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ ద్వారా వారు ప్రభుత్వ ఉద్యోగాలకు ఏ విధంగా ప్రిపేర్ కావాలో దిశా నిర్దేశం సూచించినటువంటి ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం. మాట ఇస్తే మాట తప్పని కాంగ్రెస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో, యూత్ కాంగ్రెస్ నాయకులు కల్లపల్లి వినోద్, పార్లపల్లి నాగరాజు, రోమాల రాజ్ కుమార్, జపానియా, శ్యామ్, వోల్లాల రాజేష్, గౌడుగు మానస, గాలిబు నరేష్, పంజాల అజయ్, ఫయాజ్ మహమ్మద్, సాగర్, సోహెల్, అరుణ్, దాసరపు రాకేష్, రామకృష్ణ, వెంకటేష్, మోహన్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, వడ్లూరి అరుణ్, సల్లు బాబా, అంజి, పెద్ది శివ, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ ఆధ్వర్యంలో
# 47వ రోజు అన్నదాన కార్యక్రమం



వేములవాడ ఆగస్టు 9, ( తెలంగాణ కిరణం విలేకరి): దక్షణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిత్యం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఈ రోజు 47వ రోజు సందర్భంగా సుపర్ స్టార్ మహేష్ బాబు గారి జన్మదినాన్ని పురస్కరిం చుకుని వారి అభిమానులు అందించిన మరియు కదిరె శ్రీ మహన్స్ జన్మదినాన్ని పురస్కరించుకుని వారి కుటుంబ సభ్యులు అందించిన మరియు గజ్జల హర్షిత గారి కుటుంబ సభ్యులు అందించిన సహకారంతో మరియు సంవత్సర దాతలు తోట లక్ష్మి, పబ్బ విశాల పూర్ణిమ, కూరగాయల శన్సాయ్ మౌర్య, గార్ల, మరియు శాశ్వత దాతలు నగుబోతు రవీందర్ జ్యోతి (భాను ఏజెన్సీస్)వారి సహాయంతో ఈ రోజు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పార్కింగ్ స్థలంలో 90మంది అన్నర్థులకు పేదలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్ట్ సభ్యులు కూరగాయల శ్రీశైలం గారు అన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని ఇంకా అభివృద్ధి చేయుటకు గాను ఇతర సేవ కార్యక్రమాలకు గాను మీ వంతు సహాయ సహకారాలు అందించాలనుకునేవారు ట్రస్టు నెంబర్ 8919376459,ను సంప్రదించాల్సి%శీ%దిగా కోరారు, ఇట్టి సేవ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కూరగాయల శ్రీశైలం, తోట లహరి, తోట రాము, తోట రాజేష్, మిట్ట సంతోష్, అఖిల్ గౌడ్ చింటూ, రవి ప్రిన్స్, కోడిముంజ చెందు, పిల్లి శ్రీకాంత్, నాగేందర్, రాజు, నిఖిల్ గౌడ్, బల్గురి అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగరవేయాలి

**- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు**





**జమ్మికుంట, ఆగస్టు 09 (తెలంగాణ కిరణం విలేఖరి) :** బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ అధ్యక్షతన, శుక్రవారం రోజున, హర్ ఘర్ తిరంగ్ సన్నాహక సమావేశం జమ్మికుంట లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ, బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, నేటి నుండి ఈ నెల 10వ తేది నుండి 15వ తేది వరకు రాష్ట్ర పార్టీ పలు కార్యక్రమాలను ఇవ్వడం జరిగిందని, వాటన్నింటిని కార్యకర్తలు సమిష్టిగా పని చేసి విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడి ప్రాణాలర్పించిన మహనీయులను స్మరించుకుంటూ, స్వాతంత్ర ఉద్యమ కారుల చరిత్రను భావితరాలకు తెలిసే విధంగా, స్వాతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను ప్రజలకు తెలిసే విధంగా బిజెపి కార్యకర్తలు కృషి చేయాలని సంపత్ రావు సూచించారు. బిజెపి కార్యకర్తలు (హర్ ఘర్ తీరంగ్) ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగరేసే విధంగా ప్రజలను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, ఆకుల రాజేందర్, దొంతుల రాజ్ కుమార్, మోత స్వామి, ఇటుకల స్వరూప, అప్ప మధు, రాజేష్ ఠాకూర్, కైలాష్ కోటి గణేష్, కొండ్లే నగేష్, రాకేష్ ఠాగూర్, బలుసుకురి రాజేష్, బురుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్, గరేపల్లి నిరూప రాణి, ఉడుగుల రవికుమార్, శనిగరపు రవి, యనమనగండ్ల రామస్వామి, మేకల సుధాకర్ రెడ్డి, కుంభాల వెంకటరాజం, బద్రి , శ్రీవర్తి ప్రవీణ్, ఆవంచ వెంకటేష్, యంసాని సమ్మయ్య, మంతిని అశోక్, నాగపురి విజయ్, ముకుంద సుధాకర్, ఏ సృజన, కనుమల్ల లక్ష్మి, మైస భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్న రైతు



**జమ్మికుంట, ఆగస్టు 09 (తెలంగాణ కిరణం విలేఖరి) :** అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్న రైతు. ఫిర్యాదు వివరాల్లోకి వెళితే, పిర్యాధిరాలు పెండ్లి దేవిక భర్త సతీష్ రెడ్డి, శంబూనిపల్లి గ్రామం, తన బర్త ఐన పెండ్లి సతీష్ రెడ్డి, వ్యవసాయం చేసి, పంట సరిగా రాకా, అప్పుల పాలు అయి, గత కొంత కాలంగా మధ్యానికి బానిస అయి, జూలై 27, 2024 రోజున, మధ్యానం 02:00 గంటల సమయంలో, ఎదో గుర్తు తెలియని పరుగుల మందు తాగగా, 108 అంబులెన్స్ లో హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చగ, మేరుగైన చికిత్స కోసం ఎంజీఎం హాస్పిటల్ కు రిఫర్ చేయగా, ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతు, శుక్రవారం రోజున తెల్లవారుజామున 04:15 చనిపోయినాడని, మృతుడి భార్య దేవిక పిర్యాదు ఇవ్వగా, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాం అని జమ్మికుంట పట్టణ సీఐ వరంగంటి రవి తెలిపారు.

# టెక్నాలజీ ద్వారా పోగొట్టుకొన్న ఫోన్‌ని కనిపెట్టిన పోలీసులు



**జమ్మికుంట, ఆగస్టు 09 (తెలంగాణ కిరణం విలేఖరి) :** జమ్మికుంట మండలం, మాచనపల్లి గ్రామానికి చెందిన వీర్ల రవి, సుమారు నాలుగు నెలల క్రితం తనకు సంబంధించిన "రియల్ మీ సి 53" మోడల్ మొబైల్ ఫోను ను పోగొట్టుకోగా, సి ఈ ఐ ఆర్ పోర్టల్ టెక్నాలజీ ద్వారా, ఫోనును దొరకబట్టి, బాధితునికి అందించిన పట్టణ సీఐ వరంగంటి రవి. తను పోగొట్టుకున్న ఫోన్ ను తిరిగి తనకు అప్పగించిన సీఐ రవి కి వీర్ల రవి ధన్యవాదాలు తెలిపారు.

# సర్వే నెం.467లో పోలీస్ కిష్టన్న విగ్రహం ఏర్పాటు చేయాలి

**- తహశీల్దారు కు ప్రజాశివసేన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు స్వామి వినతి**



జమ్మికుంట పట్టణంలోని, పాత మున్సిపల్ ఆఫీసు సమీపంలో ఉన్న సర్వే నం.467లో గల ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమించుకొని, ప్రహరీ గోడ నిర్మించారని, ఆ భూమిని సర్కారు స్వాధీనంలోకి తీసుకోవాలని, ప్రజాశివసేన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బోళ్ల స్వామి ముదిరాజ్ కోరారు. 2018లో సదరు సర్వే నెం.లోని భూమిని ప్రభుత్వ భూమిగా చూపించారని గుర్తు చేశారు. ఆ 9 గుంటల భూమిని, ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకొని, ప్రభుత్వ ఆఫీసు కానీ, పార్క్ కానీ ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ అమరవీరుల చౌక్ గా పిలవబడే సదరు ప్రాంతంలో, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరుడైన పోలీస్ కిష్టన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. ఈ మేరకు స్వామి, శుక్రవారం రోజున, జమ్మికుంట తహశీల్దారు జి.రమేశ్ బాబుకు వినతి పత్రం సమర్పించారు.

## తాగునీటి పథకాల నిధులు
# కేంద్ర ప్రభుత్వానివే..

**- మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం**



**ధర్మపురి, ఆగస్టు 9 (తెలంగాణ కిరణం విలేఖరి):** ధర్మపురి పట్టణంలో తాగునీటి కోసం చేపట్టిన పథకానికి వినియోగించే నిధులు కేంద్ర ప్రభుత్వాన్నివేనని, తాగునీటి పథకం కోసం కేంద్ర ప్రభుత్వం అమృత్ జల్ పథకం ద్వారా నిధులు మంజూరు చేయడం హర్షనీయమని బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు బెజ్జారపు లవన్ పేర్కొన్నారు. శనివారం ధర్మపురి పట్టణంలోని స్థానిక నంది చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో అమృత్ జల్ పరియోజన పథకం ద్వారా దాదాపు 20 కోట్లు మంజూరు చేసిన సందర్భంగా బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు బెజ్జారపు లవన్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులతో మార్కెట్లో వాటర్ ట్యాంక్ నిర్మాణం, మిషిన్ భగీరథ సంపు వద్ద మరో వాటర్ ట్యాంక్ నిర్మాణం కమలాపూర్ బోల్ చెరువు నుంచి ధర్మపురి వరకు దాదాపు 18 కిలోమీటర్ల నూతన పైప్ లైన్ల నిర్మాణం కేంద్ర ప్రభుత్వం నిధులతోనే జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బెజ్జారపు లవన్, పిల్లి శ్రీనివాస్. బండారి లక్ష్మణ్. దొనకొండ నరేష్.గాజు భాస్కర్. తిరుమందాస్ సత్యనారాయణ. అప్పం మల్లేష్,మండలజు సూరజు . దివిటి శ్రీధర్. వేలగందుల ప్రణీత్. ఆసం సురేష్ ,కటకం ప్రవీణ్,నాగుల్,కాశెట్టి హరీష్. మోటార్ శ్రీను,భూమేష్. గుండా రాజేశ్వర్. తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**- 13వ వార్డు కౌన్సిలర్ శైలు-శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో..**



సిరిసిల్ల, ఆగస్టు 09, (తెలంగాణ కిరణం విలేకరి): రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని శుక్రవారం రోజు 13వ వార్డులో ఆపద సమయం లో ట్రీట్మెంట్ తీసుకొని ఖర్చుల బారిన పడిన బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మొట్టమొదటి సీఎం రేవంత్ రెడ్డి బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ శాంక్షన్ చేయగా వార్డ్ కౌన్సిలర్ శైలు- శ్రీకాంత్ గౌడ్ బాధిత కుటుంబం ఇంటికి వెళ్లి చెక్కులు అందజేయడం జరిగింది.

## హర్ ఘర్ తిరంగా అభ్యాన్ సన్నాహక కార్యక్రమం



సిరిసిల్ల, ఆగస్టు 09, (తెలంగాణ కిరణం విలేకరి): రాజన్న సిరిసిల్ల జిల్లా శుక్రవారం రోజున భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో.. మాతృశ్రీ మిని పక్షన్ హాల్ రగుడు లో హర్ ఘర్ తిరంగా అభ్యాన్ సన్నాహక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో హర్ ఘర్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ శీలం రాజు మాట్లాడుతూ.. జాతి ఐక్యత సమగ్రత కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు పేద ధనిక చిన్న ఇల్లు పెద్ద భవనం అనే తేడా లేకుండా ఇంటిపై మువ్వన్నెల జెండాను ఎగరవేసి ప్రజలందరూ జాతి ఐక్యతను సమగ్రతను చాటి చెప్పాలని సూచించారు. భారతీయ జనతా పార్టీ బూతు అధ్యక్షులు ప్రతి బూతులో ప్రజలతో మమేకమై ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసే విధంగా అందర్నీ ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి సిరిసిల్ల పట్టణ ఇన్చార్జిగా గరిపల్లి ప్రభాకర్-కోఆర్డినేటర్స్ మ్యాన రాంప్రసాద్- వురగొండ రాజును జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ నియమించినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు మాధవి గజబింకర్ చందు దాసరి శ్రీనివాస్ దుమాల శ్రీకాంత్ చేపూరి అశోక్ కొండ నరేష్, అహంకారపు రాజు ఠాగూర్ రాజుసింగ్ మొగిలి రాజు దేవేందర్ రెడ్డి ఆత్మారాం తదితరులు పాల్గొన్నారు.

# డిజెఎఫ్ రాష్ట్ర చైతన్య సదస్సు విజయవంతం చేయండి

**- దళిత జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపకుడు కాశపోగు జాన్, గద్వాల జిల్లా అధ్యక్షుడు వెంకటన్న**



**జోగుళాంబ గద్వాల, ఆగస్టు 9, (తెలంగాణ కిరణం):** జోగులంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలోని శుక్రవారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర చైతన్య సదస్సు మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర దళిత జర్నలిస్టులు అందరూ ఈ సదస్సుని విజయవంతం చేయాలని కోరారు అలాగే అంబేద్కర్ అభయ హస్తం 12 లక్షలు ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది ఈ పథకాన్ని ముందుగా దళిత జర్నలిస్టులకు అందరికీ అంబేద్కర్ అభయ హస్తం 12 లక్షలు ఇవ్వాలి అని ప్రధాన డిమాండ్ తో పాటు ప్రతి జిల్లాలో దళిత జర్నలిస్టులకు అక్రిడేషన్ కమిటీ నెంబర్ స్థానం కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని రాష్ట్ర అధ్యక్షుడు కాశపోగు జాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డేవిడ్ డిమాండ్ చేశారు రాష్ట్ర సదస్సును ఈనెలలో జరిగే సభలకు దళిత జర్నలిస్టులు అందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల ఫోరం జిల్లా అధ్యక్షుడు వెంకటన్న, తాటికుంట తిరుమల్, శాంతిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణకోటికి మొక్కలే జీవనాధారం

**- డి ఆర్ డి ఓ కిషన్ - మొక్కల పెంపకం ప్రతి పౌరుని బాధ్యత.**

**- వృక్ష సంపద వెలకట్టలేని ఆస్తి - పెద్ద ఎత్తున హాజరైన ప్రజలు ప్రజాప్రతినిధులు**



**తాండూర్** ప్రాణకోటికి మొక్కలే జీవనాధారం గనుక ప్రాణవాయువులనిచ్చే మొక్కలను పెంచుకుందామని డిఆర్డిఓ కిషన్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం మంచిర్యాల జిల్లా తాండూర్ మండల్ లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డిఆర్డీఓ అనంతరం వారు మాట్లాడుతూ గతంలో పెద్ద పెద్ద వృక్షాలు ఉండేవి, చల్లని నీడను ఇచ్చే చెట్లు ఇప్పుడు కనిపించటం లేదన్నారు. భవిష్యత్తు ముందు తరాలకు మంచి జరగాలి అంటే ఇప్పుడు నుండే మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అశోక చక్రవర్తి భవిష్యత్తు గురించి ఆలోచించి మొక్కలు నాటారన్నారు. అవే మొక్కలు రోడ్లకు ఇరువైపులా ఉన్నాయన్నారు. డిపార్టమెంట్ కాక ఇళ్ళలో కూడా మొక్కలు నాటే బాధ్యత మీా అందరిపై ఉందన్నారు. గతంలో పందిర్లకు తీగలు మొక్కలు ఉండేవి?ఇప్పుడు చూద్దామన్న కనిపించటం లేదన్నారు.వాడ ఊరు బాగుండాలని లక్ష్యంతో అందరు మొక్కలు నాటాలన్నారు. ప్రజలను భాగస్వామ్యం చెయటం కోసమే మొక్కలు నాటే కార్యక్రమం చెపట్టామన్నారు. ఊర్లలో కోతుల బెడద చాలా ఉందని తెలిపారు. అడవిలో దొరికే ఫలాలను కొతులకు అందేలా చూడాలని తెలిపారు.కాలుష్యం నివారణ చెయ్యాలన్న మొక్కలను పెంచటమే ఒకే ఒక్క మార్గమని తెలిపారు. ప్రతి ఒక్కరు మొక్కను నాటాటమే లక్ష్యంగా భావించి మొక్కలు నాటి లక్ష్యన్ని చెరుకోవాలని తెలిపారు.మనిషి మనుగడ కలగాలి అంటే చెట్లను పెంచాలన్నారు. గతంలో పెద్దలు 100 సంవత్సరాలు బతికారు అంటే చెట్లే కారణం అన్నారు. ప్రతి నిత్యం మనిషి జీవితంలో చెట్లతో అవసరం ఉంటుందన్నారు. జ్ఞానం పెంపోదించుకోవాలన్న పచ్చని చెట్ల కిందకు వెళితే ప్రశాంతంగా ఉంటుందని తెలిపారు. చెట్లను నరకటం మహపాపం అన్నారు. చెట్లను పెంచాలనే ఉద్దేశ్యంతో అవగాహన కార్యక్రమాలు జరుపుతున్నామని తెలిపారు. ఒక్కొక్క వ్యక్తి ఐదు నుండి పది మొక్కలు పెంచితే వన మహోత్సవ కార్యక్రమం విజయవంతం అవుతుందని తెలిపారు. అంతకుముందు అధికారులు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా సుమారు 300 వరకు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్,ఎంపీవో అనిల్ కుమార్,ఆర్ఐ అంజన్ కుమార్, కస్తూర్బా పాఠశాల ఎస్ఓ సుమన చైతన్య, ఏపీఎం పుమానాయక్, ఏపీవోనందకుమార్,పంచాయితీ కార్యదర్శి దివాకర్, తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, సబ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్,మాజీ జెడ్పిటిసి సాలిగామబానయ్య,తాండూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి ఈసా,మాజీ ఎంపీటీసీలు సిరంగి శంకర్,సూరంరవీందర్,మసాడి శ్రీదేవి,మాజీ కోఆప్షన్ రెహమత్ ఖాన్, తాండూర్ మండల్ ప్రజా ప్రతినిధులు గట్టు మురలీధర్,మహేందర్ రావు, దత్తాత్రేయ రావు,ఎల్క రామ చందర్,శంకర్ గౌడ్,మహమ్మద్ ఆబ్బాధ్,మాస వెంకట్ స్వామి,పేర్క రాజన్న,రమేష్ సాగర్,జావిద్,గౌస్,యువ నాయకులు చింటూ,అనిల్ కుమార్,నవీన్,ప్రవీణ్, విక్కీ,విష్ణు,శివకుమార్,పాఠశాల సిబ్బంది,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఏజెన్సీ స్థానిక ప్రజాప్రతినిధులకు
# జగన్ తాయిలం
## దక్షిణ భారత యాత్రకు పంపుతున్న వైనం



**అమరావతి** ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో పార్టీ అభ్యర్థి, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విజయం ఏమంత తేలిక కాదని వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్రెడ్డికి అర్థమైపోయింది.దాని పరిధిలోని గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో. వైసీపీకి పూర్తి మెజారిటీ ఉన్నా.. పదికి పది స్థానాలను టీడీపీ కూటమి గెలుచుకోవడం మింగుడుపడడం లేదు. దీంతో ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో ఓటర్లుగా ఉన్న వైసీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులైన ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లను కాపాడుకునే ప్రయత్నాల్లో పడ్డారు. టీడీపీ కూటమికి వారెవరూ అందుబాటులో లేకుండా కుటుంబాలతోపాటు దక్షిణ భారత యాత్రకు పంపుతున్నారు.ఇప్పటికే అరకు, పాడేరు నియోజకవర్గాలకు చెందినవారిని బెంగళూరు తీసుకెళ్లినట్లు వైసీపీ నేతలు చెబుతున్నారు. ఇక పెందుర్తి, పాయకరావుపేట, నర్సీపట్నం నియోజకవర్గాలకు చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు తమ కుటుంబసభ్యులతో గురువారం తాడేపల్లి నివాసానికి తరలివచ్చారు. వారినుద్దేశించి జగన్ మాట్లాడుతూ. ప్రత్యర్థి పార్టీలు ఐదు లక్షలు ఇస్తాం. పది లక్షలు ఇస్తామని బేరసారాలు చేస్తాయని. వాటికి లొంగిపోయి అమ్ముడుపోవద్దని సూచించారు. 2014లో వైసీపీ నుంచి గెలిచి. టీడీపీలోకి వెళ్లిన 23 మంది ఎమ్మెల్యేలకు రూ.20 కోట్ల చొప్పున ఇస్తామని నమ్మించి.కేవలం అడ్వాన్సు ఇచ్చి వదిలేశారని చెప్పారు. ఇప్పుడు కూడా విశాఖ జిల్లా స్థానిక ప్రజాప్రతినిధులకు అడ్వాన్సులతోనే సరిపుచ్చుతారని హెచ్చరించారు. అప్పుడు టీడీపీలోకి వెళ్లినవారు మోసపోయామని తెలిసి వెనక్కి వస్తామంటే రాజకీయ విలువల కోసం తాను రావద్దన్నానంటూ బుధవారం అరకు, పాడేరు నియోజకవర్గాల ప్రతినిధులకు చెప్పిన మాటే చెప్పారు. నాడు టీడీపీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలకు రాజకీయ భవిష్యత్ లేకుండా పోయిందన్నారు. విశాఖ స్థానిక సంస్థల్లో టీడీపీ కూటమి కంటే వైసీపీకి సుమారు 400 స్థానాలు అధికంగా ఉన్నా. పలువురు ప్రజాప్రతినిధులు అధికార కూటమి వైపు చూస్తుండడంతో జగన్ ఆందోళన చెందుతున్నారు. ఓవైపు రాజకీయ విలువల గురించి మాట్లాడుతూ. వారిని పది రోజులపాటు యాత్రలకు పంపుతుండడం గమనార్హం. ఆ తర్వాత విశాఖలో క్యాంపు, నిర్వహించనున్నారు. ఈ నెల 30న పోలింగ్ జరుగనుంది.

# కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్, కోర్టు లైసెన్ ఆఫీసర్స్‌తో సమీక్షా సమావేశం



**రామగుండం** కోర్టు డ్యూటీ ఆఫీసర్ లు నేరస్థులు శిక్షల నుండి తప్పించుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించి నేరస్తులకు శిక్షలు పడుటకు కృషి చేయాలని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐజి, అన్నారు. రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిదిలోని పోలీస్ స్టేషన్ లలో పనిచేస్తున్న కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ మరియు కోర్టు లైసెన్ ఆఫీసర్స్ తో కమిషనరేట్ లో సిపి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ. కోర్టు కానిస్టేబుల్ కోర్టు కేలండర్ తయారు చేసుకోవాలని, నిందితులకు శిక్షలు పడేటట్లు సాక్షులను మోటివేషన్ చేయాలన్నారు. ప్రతీ కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని, షెడ్యూల్ ప్రకారం సాక్షులను కోర్టులో హాజరుపర్చాలని సూచించారు. పెండింగ్, పెట్టి కేసులు వెంటనే డిస్పోజల్ చేయాలని, నేరస్తులకు శిక్షలు పడితే నేరాలు తగ్గుముఖం పడతాయన్నారు. కోర్ట్, వారెంట్స్ , సమన్స్, వర్టికల్స్ గురించి పోలీస్ స్టేషన్లో పని చేస్తున్న కోర్ట్ కానిస్టేబుల్ అధికారులు తమ విధిలో భాగంగా ఎప్పటికప్పుడు ఎన్.బి.డబ్ల్యూ. నాన్ బేలబుల్ వారెంటులను, క్రమం తప్పకుండా అమలు పరిచి నేరస్తులకు శిక్షలు పడేవిధంగా కృషిచేయాలని, కన్విక్షన్ రేటును పెంచాలని అన్నారు. కోర్టు కానిస్టేబుల్ బాధ్యత చాలా కీలకమైనదని, నేర రహిత సమాజముగా తీర్చిదిద్దాలంటే నిందితులకు కోర్టులో శిక్షపడే విధంగా కోర్టు డ్యూటీ పోలీసు సిబ్బంది శ్రమించాలని, ఇందుకోసం ఎఫ్ఐఆర్ నమోదు అయినప్పటి నుండి కేసు పూర్తయ్యేంతవరకు నిందితుల నేరాలను నిరూపించేందుకు అవసరమైన రుజువులు, పత్రాలు, సాక్షుల వాగ్మూలంను కోర్టుకు సమర్పించడంలో కోర్టు కానిస్టేబుల్ ప్రత్యేక శ్రద్ద, బాధ్యత తీసుకోవాలని సూచించారు. కోర్టు నందు ఎఫ్ఐఆర్ లను సరైన సమయంలో అందించాలని కేసుల్లో ఉన్నటువంటి ప్రాపర్టీని సరైన సమయంలో కోర్టు నందు డిపాజిట్ చేయాలి. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషిచేయాలని, నేరస్తులకు వారంట్స్, సమన్స్, సత్వరమే ఎగ్జిక్యూటివ్ అయ్యే విధముగా చర్యలు తీసుకోవాలని, కోర్టు ప్రాసిక్యూషన్ కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు తెలియజేయాలని, కోర్ట్ క్యాలెండర్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని మరియు కేసు ట్రయల్స్ సమయములో పబ్లిక్ ప్రాసిక్యూటర్ యొక్క సలహాలు సూచనలు పాటించాలని, కోర్టు పెండింగ్ ట్రయల్ కేసులు, వారెంట్స్, సమన్స్, సి.సి.టి.యన్.యస్ లో కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్, లో డాటా ఎంటర్ చేయాలని సూచించారు.



కోర్టు నందు ట్రయల్ జరిగిన కేసులు ఎంటర్ చేసినచో పెండింగ్ లేకుండా వుంటుందని తెలిపారు. భాదితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, భాదితులకు మరింత నమ్మకం పెరిగేలా ప్రతి ఒక్క అధికారి పనిచేయాలని సూచించారు. అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, గోదావరి ఖని ఏసీపీ రమేష్, పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు బెల్లంపల్లి ఏసిపి రవి కుమార్,స్ఎపెషల్ఆ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు , ఎసిపి ప్రతాప్,సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ బుద్దే స్వామి ,పెద్దపల్లి,మంచిర్యాల జోన్ ల కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# ఛైర్మన్, జయాబచ్చన్ మధ్య వాగ్వాదం

**న్యూఢిల్లీ :** రాజ్యసభలో ఛైర్మన్ జగదీప్ ధన్‌కర్, ఎంపీ జయా బచ్చన్ మధ్య వాగ్వాదం జరిగింది. ఫలితంగా కాసేపు సభలో గందరగోళం నెలకొంది. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని కించపరిచారంటూ ధన్‌కర్..జయాబచ్చన్‌పై అసహనం వ్యక్తం చేశారు. అయితే..జయా బచ్చన్ కూడా అదే స్థాయిలో ధన్‌కర్‌పై మండి పడ్డారు. అంత గట్టిగా ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. ఫలితంగా ఒక్కసారిగా వాగ్వాదం మొదలైంది. తాను ఓ నటినని చెప్పి జయా బచ్చన్ ఎవరి బాడీ లాంగ్వేజ్ ఎలా ఉందో అర్థం చేసుకోగలనని, ఇలా గట్టిగా మాట్లాడడం సరికాదని అన్నారు. "నేను ఆర్టిస్ట్‌ని. ఓ మనిషి బాడీ లాంగ్వేజ్, ఎక్స్‌ప్రెషన్స్‌ని బట్టి ఎలా మాట్లాడుతున్నారో అర్థం చేసుకోగలను. మీరు చాలా గట్టిగా మాట్లాడుతున్నారు. ఇది ఏ మాత్రం సరికాదు. మీరు ఛైర్మన్ హోదాలో ఉన్నప్పటికీ మనమంతా ఒక్కటే"

**- జయా బచ్చన్, ఎంపీ**

ఈ వ్యాఖ్యలు చేస్తుండగానే జగదీప్ ధన్‌కర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆమె స్పీచ్‌ని అడ్డుకున్నారు. దయచేసి కూర్చోండి అని మందలించారు. మీరు సెలబ్రిటీ అయితే అయ్యుండొచ్చని కానీ సభా మర్యాదలు పాటించాలని తేల్చి చెప్పారు. "జయా జీ దయచేసి కూర్చోండి. మీకు బయట చాలా గొప్ప పేరుండొచ్చు. ఓ యాక్టర్ ఎవరైనా డైరెక్టర్ చెప్పినట్టే చేయాలి. ఇప్పటి వరకూ చేసింది చాలు. మీరు సెలబ్రిటీ అయితే అయ్యుండొచ్చు. కానీ సభా మర్యాదలంటూ కొన్ని ఉంటాయి. వాటిని కచ్చితంగా పాటించాల్సిందే"

**- జగ్‌దీప్ ధన్‌కర్, రాజ్యసభ ఛైర్మన్**

అంతకు ముందు కూడా ఇదే విధంగా ఇద్దరి మధ్యా వాగ్వాదం జరిగింది. పది రోజుల్లో దాదాపు నాలుగు సార్లు ఇద్దరి మధ్య ఇలాంటి వాదనలే కొనసాగాయి. జయా అమితాబ్ బచ్చన్ అని పిలవడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రతిసారీ భర్త పేరు ఎందుకు చెప్పాలని ప్రశ్నించారు. తమకంటూ ఓ గుర్తింపు ఉందని స్పష్టం చేశారు. తన భర్త సాధించిన విజయాలకు గర్వంగానే ఉన్నప్పటికీ..మహిళలకు ప్రత్యేక గుర్తింపు అంటూ లేకుండా చేస్తున్నందుకు బాధగా ఉందని అన్నారు జయా బచ్చన్. దీనిపైనా జగదీప్ ధన్‌కర్ సమాధానమిచ్చారు. ఎలక్షన్ సర్టిఫికేట్‌లో పేరు ఎలా ఉంటే..అలాగే పిలిచినట్టు క్లారిటీ ఇచ్చారు. కావాలంటే పేరు మార్చుకోవచ్చని, అందుకు వెసులుబాటు ఉందని స్పష్టం చేశారు. అయితే ఈ పరిణామాల మధ్య అమితాబ్ బచ్చన్ చేసిన ట్వీట్ సంచలనమవుతోంది. పరోక్షంగా ఈ వివాదంపైనే పోస్ట్ పెట్టారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. "సమయం చాలా బలమైంది. ఏం జరగాలన్నా వేచి చూడక తప్పదు" అని పోస్ట్ పెట్టారు అమితాబ్. మరి ఈ వివాదానికి ఈ పోస్ట్‌కి ఏదైనా సంబంధం ఉందా లేదా అన్నది మాత్రం క్లారిటీ లేదు.

## వన మహోత్సవ మొక్కల సంరక్షణపై

# ప్రత్యేక దృష్టి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- 147 హెక్టార్లలో సింగరేణి ఆర్జి 3 ద్వారా మొక్కలు పెంపకం
- రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని సింగరేణి ఆర్జి 3 లో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**కమాన్ పూర్** వన మహోత్సవం క్రింద నాటే మొక్కల సంరక్షణ పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలోని సింగరేణి ఆర్జి 3 పరిధిలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు.ఆర్జి 3 బొగ్గు బ్లాక్ పరిధిలో నర్సరీని కలెక్టర్ సందర్శించి మొక్కల పెంపకం విధానాన్ని తనిఖీ చేశారు. వన మహోత్సవం కార్యక్రమం కింద చేపట్టిన మొక్కల పెంపకం లక్ష్యాలు, వాటి సంరక్షణకు తీసుకుంటున్న చర్యలు వంటి పలు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమం కింద ప్రస్తుతం సంవత్సరంలో సింగరేణి ఆర్జీ 3 పరిధిలో 147.6 హెక్టార్లలో మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, దీనికి అనుగుణంగా ఓబి వద్ద 23 హెక్టార్లు , బ్లాక్ ప్లాంటేషన్ కింద 121.6 హెక్టార్లు, అవెంజర్ ప్లాంటేషన్ కింద 3 కిలోమీటర్ల మేర మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను గుర్తించి ఇప్పటి వరకు 70 వేల 480 మొక్కలు నాటడం జరిగిందని అన్నారు.వన మహోత్సవం కింద నిర్దేశించిన లక్ష్యం మేర మొక్కలు నాటి వాటి సంరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సింగరేణి పరిధిలో గ్రీనరీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని, పచ్చదనం పెంపొందించడం వల్ల పర్యావరణ కాలుష్యం తగ్గుతుందని, దీనిపై మరింత ఫోకస్ తో పని చేయాలని కలెక్టర్ సూచించారు.ఆర్జీ 3 పరిధిలో ఇప్పటివరకు 616 హెక్టార్ల స్థలంలో దాదాపు 10 లక్షల పైగా మొక్కలు నాటడం జరిగిందని, వీటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సింగరేణి నర్సరీ ద్వారా అవసరమైన మొక్కలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.అనంతరం రత్నాపూర్ గ్రామంలోని ఓపెన్ కాస్టింగ్ వద్ద మొక్కలు నాటేందుకు గుర్తించిన స్థలంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ సింగరేణి అధికారులు మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శివయ్య, సింగరేణి ఆర్ జి 3 జనరల్ మేనేజర్ సుధాకర్ రావు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానానికి ట్రాక్టర్ విరాళం



**శ్రీశైలం** శ్రీశైలం దేవస్థానానికి శుక్రవారం రోజు (09,08,2024) ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకు శ్రీశైలం శాఖ వారు దేవస్థానానికి ట్రాక్టరును సమర్పించారు. ఈ మేరకు బ్యాంకు ఛైర్మన్ ఎస్. సత్యప్రకాశ్ సింగ్, కడప వారు సదరు ట్రాక్టరును కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు వారికి అందజేయడం జరిగింది.ఈ ట్రాక్టరు విలువ రూ. 12 లక్షల దాకా ఉంటుందని బ్యాంకు అధికారులు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముందుగా గంగాధరమండపము వద్ద ట్రాక్టరుకు వాహనపూజలను జరిపించబడ్డాయి. కార్యక్రమానంతరం బ్యాంకు అధికారులకు స్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలు, లడ్డూ ప్రసాదాలు, స్వామిఅమ్మవార్ల చిత్రపటాన్ని అందజేయబడ్డాయి.ఈ కార్యక్రమములో దేవస్థానం ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు వి. రామకృష్ణ, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు (ఐసి) చంద్రశేఖరశర్మ ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకు, నంద్యాల రీజినల్ మేనేజర్ పి.వి. రమణ, శ్రీశైలం శాఖ మేనేజరు కె.సుబ్రహ్మణ్యం, స్థానిక ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకు శాఖ పూర్వపు మేనేజర్ కె. రామచంద్రశర్మ బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో సూపర్ స్టార్

# మహేష్ బాబు జన్మదిన వేడుకలు

**నంద్యాల** మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామంలో సూపర్ స్టార్ మహేష్ బాబు వీరభిమాని నాసిర్ పఠాన్ , మధుసూధన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదిన వేడుకలు అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగళ్ళపాడు వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా నాసిర్ పఠాన్ మాట్లాడుతూ మహేష్ బాబు జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మహేష్ బాబు ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని , తన పుట్టినరోజు సందర్భంగా వందలాదిమందికి ఉచితంగా మరెంతో మందికి గుండె ఆపరేషన్లు చేయించాలని మనసారా దేవుణ్ణి కోరుకుంటున్న అని తెలిపారు. పసుపుల మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ వీరి సేవా కార్యక్రమాలు అనేక రూపాలుగా నేడు రాష్ట్రంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. పేద విద్యార్థులను ఆదుకొనుట, అన్నదానం నిర్వహించుట, కరోనా సహాయములో వివిధ సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాసిర్ పఠాన్ , పసుపుల మధుసూధన్ రెడ్డి , అనాధ రక్షక్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు వల్లంకొండు సాయి సుదర్శన్ రావు , ఫసక్ బాలాజీ , అబ్దుల్ మునాఫ్ , ఎల్క్ట్రానిక్ బాషా , మాలి భాష ( చికెన్ సెంటర్) , అజ్జు , సమీా , పాములేటీ , సర్దార్ , ( ఫుట్ వేర్ ) జాని , వృద్ధులు , తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామ్ నగర్ కాలనీకి నీటి సమస్య తీర్చాలి

**తాడేపల్లిగూడెం** పడాల గ్రామసభలో కూటమి నాయకుల తీర్మానం పడాల శ్రీరామ్ నగర్ కు ప్రతిరోజు మంచినీటి ని అందించాలని పడాల కూటమి నాయకులు గ్రామసభలో తీర్మానించారు. తాడేపల్లిగూడెం మండలం పడాల గ్రామ పంచాయతీలో శుక్రవారం పిఓపిఆర్డి ఎం వెంకటేశ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు కామిశెట్టి ఉమాశంకర్, కామిశెట్టి శ్రీను, తన్నీటి సాల్మన్ రాజు, పులి గోపాలకృష్ణ, కొల్లాటి శివలు శ్రీరామ్ నగర్ లో ప్రజలు మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సమస్యను తీర్చాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో నాయకులంతా శ్రీరామ్ నగర్ కాలనీలో ఫిల్టర్ బెడ్లు పూర్తికావడానికి రెండు నెలల వరకు పడుతుందని ఆ సమయం వరకు గ్రామం నుంచి మంచినీరు అందించే ఏర్పాటు చేయడానికి అంగీకరించారు. గ్రామ సభలో మరిన్ని అంశాలను ప్రజల సమస్యలను చర్చించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు పులి దత్తుడు ప్రసాద్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ శాసనసభకు రావాలి

**చెబ్రోలు** రాష్ట్ర శాసహనసభలో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన శాసనసభ సభ్యులకు సభలో మాట్లాడే అవకాశం ఇస్తున్నట్లే మాజీ ముఖ్యమంత్రి,పులివెందుల ఎమ్మెల్యే వైయస్.జగన్మోహన్ రెడ్డికి కూడా సభలో మాట్లాడే అవకాశం ఇస్తానని, ఆయన శాసనసభకు హాజరుకావాలని కోరుకుంటున్నానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. పిఠాపురం నియోజకవర్గం చేబ్రోలువద్ద గల మాజీ ఎమ్మెల్యే వర్మ గెస్ట్ హౌసుకు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వచ్చారు. .ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వర్మ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడును ఘనంగా సన్మానించారు.అనంతరం అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మీడియాతో మాట్లాడుతూ.,త్వరలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎమ్మెల్యేలందరికీ శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

# అన్నవరం సత్యదేవుని ధ్వజస్తంభం స్వర్ణమయం

**అన్నవరం** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం అణివేటి మండపంలోని ధ్వజ స్తంభానికి స్వర్ణమయం మేఖలాలు, సుదర్శన్ చక్రం వంటి పనులు గురువారంతో పూర్తయింది. శుక్రవారం ఉదయం 10 గంటలకు ధ్వజ స్తంభానికి అమర్చిన స్వర్ణ మేఖలాలు, సుదర్శన చక్రానికి ఇంచార్జ్ ఈవో రమేష్ బాబు ఆధ్వర్యంలో అర్చకులు వేద పండితులు పురోహితులు ప్రత్యేక పూజలు చేసి 11 గంటలకు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. 300 కిలోల రాగితో రూపొందించిన ధ్వజ స్తంభానికి, తాపడానికి 1800 గ్రాములు బంగారం, అయిందని దేవస్థానం అధికారులు తెలియజేశారు. నెల్లూరుకు చెందిన దాతలు సహాయంతో మూడు కోట్లతో నూతన ధ్వజస్తంభం ప్రతిష్ట, దానికి స్వర్ణకవచం పనులు గత సంవత్సరం ప్రారంభం అయిన సంగతి విధితమే. ఈ ధ్వజస్తంభం కవచాల పనులను చెన్నైకి చెందిన స్మార్ట్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో బంగారు పూత పనులు చేయించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరుకు చెందిన ధ్వజస్తంభ దాత దంపతులు, ఏఈఓ దామెర్ల కృష్ణారావు, నాగభట్ల రవి శర్మ, పాలంకి పట్టాభిరామమూర్తి ( పెదపండు) అర్చకులు కోట సుబ్రహ్మణ్యం, దత్తు శర్మ, సుధీర్ కుమారు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ఫలాలు అందని గిరి పల్లెలు

**విజయవాడ** గిరిజన బిడ్డలకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలని ఏపీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డి అన్నారు. అపురూపం ఆదివాసి సంస్కృతి. సంప్రదాయాలు, కట్టుబాట్లతో జీవనం. విలక్షణమైన ఆహార్యం.. గొప్ప ఐక్యత, అడవితల్లి ఒడిలో నిత్యం ఒదిగి సాగే పయనం. ఇలా ప్రత్యేక జీవనశైలి ఆదివాసీల సొంతమని అన్నారు. తమ సంస్కృతిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ, భవిష్యత్తుపై కోటి ఆశలు పెట్టుకుని, మనుగడ సాగిస్తున్న అడవి బిడ్డల జీవితాలపై
నేటి ప్రభుత్వాలు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాయి. కనీస మౌలిక సదుపాయాలకు గిరి పల్లెలునోచుకోవడంలేదు. సంపూర్ణంగా సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందడంలేదు. దయనీయంగా కొనసాగుతున్న గిరిజనుల జీవనం, కాలినడకలు.. డోలీ మోతలు..విద్య, వైద్యం, రోడ్లు, రవాణా అంతంతమాత్రం. ఇది మన రాష్ట్రంలో గిరిజనాభివృద్ధిని అన్నారు. !

# దివిసీమకు పెరుగుతున్న వరద ఉద్ధృతి

**అవనిగడ్డ** దివిసీమకు వరద ఉధృతి పెరుగుతోంది. వరద ప్రవాహానికి అవనిగడ్డ, పాత ఎడ్లంక కాజ్ వే కొట్టుకుపోయింది. అవనిగడ్డ, పాత ఎడ్లంక గ్రామాల మధ్య రాకపోకలు నిలిచాయి. గ్రామస్తుల రాకపోకల కోసం తాత్కాలికంగా పడవలను ఏర్పాటు చేసారు రెవెన్యూ సిబ్బంది. కాజ వే కొట్టుకుపోయిన ప్రదేశాన్ని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ పరిశీలించారు. వరద తగ్గే వరకు అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేసారు. కాజ్వే కొట్టుకుపోవడంతో నదిలోకి జనాభా ఎవరు వెళ్లకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటుచేసారు.

# బకాయిలకోసం రైతుల రాస్తా రోకో

**నర్సాపురం** రైతులకు ధాన్యం బకాయిలు చెల్లించాలంటూ పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం మండలం చిట్టవరం బైపాస్ వద్ద రైతు సంఘాల ఆధ్వర్యంలో జాతీయ రహదారిని దిగ్బంధం చేశారు. దీంతో నరసాపురం పాలకొల్లు216 జాతీయ రహదారిపై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించిపోయింది పరిస్థితి ఉధృతంగా మారడంతో పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు ఒకానొక దశలో రైతు సంఘం నాయకులకు పోలీసులు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. రైతులకు సొమ్ము ఎప్పుడు చెల్లిస్తారో ప్రభుత్వం ప్రకటించే వరకు ఆందోళన విరమించేది లేదని రైతులు తేల్చి చెప్పడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తతకు దారితీసింది ఇప్పటికే మల్లవరంలో 600 ఎకరాలు క్రాప్ హాలిడే ప్రకటించడం జరిగిందని చెప్పారు. చివరికి నరసాపురం ఆర్డీవో అచ్యుత్ అంబరీష్, ఆూఖ జి, శ్రీనివాసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని రైతులకు నచ్చచెప్పారు.

# వైసీపీకి ఆళ్ల నాని రాజీనామా

**ఏలూరు :** వైఎస్ఆర్‌సీపీ ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉన్న మాజీ మంత్రి ఆళ్ల నాని పార్టీ పదవులకు.. రాజీనామా చేస్తున్నట్లుగా ప్రకటించారు. పార్టీ జిల్లా అధ్యక్ష పదవితో పాటు.. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పదవికి కూడా రాజీనామా చేశారు. ఈ మేరకు జగన్‌కు లేఖ రాశారు. అయితే ఆయన పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయలేదని అనుచరులు చెబుతున్నారు. అయితే ఆయన రాజకీయాలకు దూరంగా ఉండాలని అనుకుంటున్నారని అందుకే .. పార్టీ పదవులకు రాజీనామా చేశారని చెబుతున్నారు.ఏలూరు జిల్లాలో సీనియర్ నాయకుడు ఆళ్ల నానిగా ప్రసిద్ధుడైన కాళీ కృష్ణ శ్రీనివాస్ మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రోత్సాహంతో మొదటి సారి 2004లో గెలిచారు. తర్వాత 2009లోనూ గెలిచారు. 2014లో ఓడిపోయారు. మళ్లీ 2019లో వైసీపీ తరపున పోటీ చేసి విజయం సాధించారు. ఆయన డిప్యూటీ సీఎం హోదా జగన్ ఇచ్చారు. కానీ రెండున్నరేళ్ల తర్వాత పదవి నుంచి తప్పించారు. మంత్రిగా కీలకమైన శాఖల్ని ఇచ్చినప్పటికీ ఆయనకు స్వేచ్ఛగా పని చేసుకునే అవకాశం లభించలేదు. మంత్రి పదవి పోయిన తర్వాత మరింత సైలెంట్ అయ్యారు. పార్టీ తరపున పోటీ చేస్తారా లేదా అన్నదానిపైనా అనుమానాలు వచ్చాయి. అయితే జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చి ఆయనను బుజ్జగించారు. కానీ ఆయనకు వ్యతిరేకంగా వైసీపీ నాయకత్వం ఇతర నేతల్ని ప్రోత్సహించింది. ఈ కారణంగా ఆయన కొంత కాలంగా సైలెంట్ గా ఉన్నారు. హైకమాండ్ తీరుపై మనస్తాపానికి గురయ్యారు. గత ఎన్నికల్లో ఆయన ఎప్పుడూ లేని విధంగా 62 వేల ఓట్ల తేడాతో.. టీడీపీ అభ్యర్థి బడేటి రాధాకృష్ణయ్య చేతిలో ఓడిపోయారు. అప్పటి నుంచి ఇతపూర్తి స్థాయిలో పార్టీకి దూరంగా ఉంటున్నారు. ఇప్పుడు నేరుగా పార్టీకి రాజీనామా చేయకపోయినా పార్టీ పదవులకు రాజీనామా చేశారు. పార్టీకి రాజీనామా చేయలేదు కాబట్టి ఆయనను హైకమాండ్ బుజ్జగిస్తుందని వైసీపీ నేతలు బావిస్తున్నారు. అయితే కొన్ని కారణాలతోనే పార్టీకి రాజీనామా చేయలేదని కానీ ఇప్పటికిప్పుడు మళ్లీ యాక్టివ్ రాజకీయాలు చేసే ఉద్దేశం లేదని ఆళ్ల నాని అనుచరులు చెబుతున్నారు.

ఏడాది తర్వాత ఆయన పరిస్థితుల్ని బట్టి ఇతర పార్టీల్లో చేరే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు. వైఎస్ఆర్‌సీపీకి ప్రతి రోజూ ఎవరో ఒక ప్రముఖ నేత రాజీనామా చేస్తూండటంతో ఆ పార్టీలో కొత్త గుబులు ప్రారంభమయింది. పార్టీ భవిష్యత్ పై ఆందోళనతో ఉన్న వారు .. తమ రాజకీయ భవిష్యత్ కోసం ఇప్పటి నుండే జాగ్రత్తలు తీసుకుంటున్నారని అంటున్నారు.

# దేశమంతా విస్తారంగా వానలు

**న్యూఢిల్లీ :** దేశంలో రుతుపవనాలు మరింత చురుగ్గా కదులుతున్నాయి. ఉత్తర , దక్షిణ , తూర్పు , పశ్చిమ భారత్‌లో అన్ని చోట్ల రుతుపవనాలు విస్తరించాయి. ఉత్తరాఖండ్‌లో వరదల విలయం కొనసాగుతోంది. జమ్ముకశ్మీర్‌లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. రాజోరి జిల్లాల్లో వరదల కారణంగా అపారనష్టం జరిగింది. కొండచరియలు విరిగిపడడంతో రహదారులు ధ్వంసమయ్యాయి. రాజోరిలో చాలా గ్రామాల్లో కుంభవృష్టి కురుస్తోంది. రోడ్లు ధ్వంసం కావడంతో రాకపోకలు నిలిచిపోయాయి. సహాయక చర్యలను అధికారులు వేగవంతం చేశారు. ఆర్మీ కూడా సహాయక చర్యల్లో పాల్గొంటోంది. రాజోరిలో చాలా వాహనాలు బురదవరదలో చిక్కుకున్నాయి. కొన్ని వాహనాలు వరదనీటిలో కొట్టుకుపోయాయి.ఉత్తరాఖండ్ కూడా వరదల విలయం నుంచి కోలుకోవడం లేదు. హరిద్వార్‌లో గంగానది ఉప్పొంగి ప్రవహిస్తోంది. కొండచరియలు విరిగిపడడంతో వందలాది గ్రామాల్లో రోడ్డు ధ్వంసమయ్యాయి. భారీ వృక్షాలు నేలమట్టమయ్యాయి. వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. 10 జిల్లాల్లో రానున్న 24 గంటల్లో అతి భారీవర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ హైఅలర్ట్ జారీ చేసింది.వారణాసిలో కూడా గంగా ప్రవాహం మరింత పెరిగింది. నమోఘాట్‌తో పాటు చాలా ఘాట్లు వరదనీటిలో మునిగిపోయాయి. ప్రజలు అప్రమత్తంగ ఉండాలని అధికారులు సూచించారు.తమిళనాడులో కూడా భారీవర్షాలు కురుస్తున్నాయి. కోయంబత్తూరు జిల్లా లోని అలియార్ డ్యాం ఆరోసారి నిండడంతో రైతుల నీటి కష్టాలు తీరాయి. దీంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎగువన కర్నాటకలో కూడా భారీవర్షాలు కురియడంతో డ్యాం లోకి నిరంతరం వరదప్రవాహం కొనసాగుతోంది.

కర్నాటక లోని యాద్గిర్‌లో కుండపోత కురిసింది. ఇళ్ల లోకి వరదనీరు ప్రవేశించడంతో జనం లబోదిబోమంటున్నారు. వందల ఎకరాల్లో పంటనష్టం జరిగింది. లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు.అసోంలో వరుణుడి ప్రతాపం కొనసాగుతోంది . గౌహతిలో భారీవర్షాల కారణంగా జనజీవితం స్తంభించింది. రోడ్లన్నీ జలమయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## ఆరు రోజులుగా

# కొనసాగుతున్న ఆందోళన

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో నిజాం కాలేజీ హాస్టల్ కోసం విద్యార్థుల ఆందోళన ఆరు రోజులుగా కొనసాగుతుంది. గతంలో అండర్ గ్రాడ్యుయేషన్ విద్యార్థినిల కోసం నిర్మించిన హాస్టల్ను యుజీ, పీజీ విద్యార్థులకు కేటాయించారు. అయితే యూజీ విద్యార్థులకు సరిపోయిన తర్వాత మిగిలిన సీట్లను మాత్రమే పిజి విద్యార్థులకు కేటాయించుతామని గతంలో విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది అకాడమీ ఇయర్‌కు యూజి, పిజి విద్యార్థులకు 50-50 తరపున హాస్టల్ కేటాయిస్తామని ప్రిన్సిపల్ చెప్పడంతో యూజీ విద్యార్థులు ఆందోళన బాట పట్టారు. తామంతా ఇంటర్ పూర్తి చేసుకొని డిగ్రీ కోసం ప్రతిష్టాత్మక నిజాం కాలేజీలో చదివేందుకు వచ్చామని కానీ ఇక్కడ హాస్టల్ ఫెసిలిటీ లేకపోవడంతో బయట ప్రైవేటు హాస్టల్స్‌లో ఉండి ఖర్చు పెట్టే స్తోమత తమకు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారుదాదాపు 1500 మంది యూజీ విద్యార్థులు అదేవిధంగా 1500 మంది పీజీ విద్యార్థులతో అత్యంత పెద్ద సంఖ్యలో కళాశాల నిర్వహణ జరుగుతుంది. ఇందులో యూజీ అమ్మాయిల కోసం 2022లో నిర్మాణం పూర్తయిన ఒక ప్రత్యేక భవనాన్ని ఆస్తులుగా కేటాయించారు దానిలో యూజీ విద్యార్థులకు దాదాపు 200 నుంచి 250 మంది విద్యార్థినిలు హాస్టల్ ఫెసిలిటీ ఎవరీ ఇయర్ కోరుకుంటారు. కానీ ఈ ఏడాది 150 మందికి మాత్రమే హాస్టల్ ఫెసిలిటీ యూజీ స్టూడెంట్స్‌కు ఇచ్చారు. మరొక 150 సీట్లను పీజీ విద్యార్థుల కోసం కేటాయించినట్లుగా విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు. అయితే మరో 90 మంది కూడా యూజీ కోటాలో హాస్టల్ కోసం అప్లై చేసుకోగా వారికి కేటాయించకపోవడంతో విద్యార్థులంతా రోడ్డెక్కి 100% హాస్టల్ భవనాన్ని యూజీ విద్యార్థులకే కేటాయించాలంటూ పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తున్నారు.

సాధారణంగా పీజీ విద్యార్థులకు ఓయూ క్యాంపస్ లో ఉన్న హాస్టల్లో అధికారులు కేటాయిస్తారు.యూజీ విద్యార్థినిల కోసమే నిర్మించిన ఈ హాస్టల్ను పీజీకి యూజీకి ఎలా సమానంగా పంచుతారంటూ అమ్మాయిలు ప్రిన్సిపల్‌ను నిలదీస్తున్నారు. కానీ ప్రిన్సిపాల్ మాత్రం విద్యాశాఖ అధికారుల సూచనల మేరకు 50 శాతం మాత్రమే కేటాయిస్తామంటూ తేల్చి చెప్పడంతో ఎట్టి పరిస్థితుల్లో యూజీ స్టూడెంట్స్ కే హాస్టల్ను కేటాయించే వరకు తమ ఆందోళన కొనసాగుతుందంటూ రోజుకో తరహాలో వినూత్నంగా విద్యార్థినిలు ధర్నా చేస్తూ ఉన్నారుబుధవారం రాత్రి సెల్ఫోన్ టార్చ్ లైకులతో వినూత్నంగా ఆందోళన చేసి గురువారం మధ్యాహ్నం వంటావార్పు కార్యక్రమాలతో నిజాం కళాశాలలో ఉన్న చింతచెట్టు కిందనే బయటాయించి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు నిజాం కాలేజీ విద్యార్థుల నిరసనకు ఎమ్మెల్సీ బలమూరు వెంకట్ మద్దతు తెలిపి విద్యార్థిని యూజీ విద్యార్థినులకే హాస్టల్లో 100% కేటాయించేలాగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అయితే లిఖితపూర్వక హామీ వచ్చేవరకు తమ ఆందోళన కొనసాగుతుందంటూ విద్యార్థినిలు ఆందోళనను కొనసాగిస్తున్నారు.

# ఎమ్మెల్యే మొదట జీతం విరాళం

**రంపచోడవరం** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం ఎమ్మెల్యేగా గతంలో అంగన్వాడీ వర్కర్ గా పని చేసిన మిరియాల శిరీష ఎన్నికయ్యారు .ఆమె సుదీర్ఘకాలం అంగన్వాడీ టీచర్ గా పనిచేశారు. అంగన్వాడీ వర్కర్ నుంచి ఎమ్మెల్యే అయ్యారు. కానీ తన పూర్వాన్ని మరిచిపోలేదు.

ఎమ్మెల్యేగా తన మొదటి జీవితాన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు వినియోగించారు. మిరీయాల శిరీష దేవి తన మొదటి నెల జీతంతొ ప్రభుత్వ హాస్పిటల్ కి ఇన్వటర్లు అందచేశారు. జడ్డంగి, రాజవొమ్మంగి, లాగరాయి ప్రభుత్వ హస్పిటల్ కి. ఇన్వటర్లు ఎమ్మెల్యే శిరీష దేవి.భాస్కర్ చేతుల మిదగా అందించారు. ప్రజా అవసారాల దృష్ట్యా మొదటి నెల జితంతో ఇన్వటర్లు కొనుగోలు

# ఎన్టీఆర్.ప్రశాంత్ నీల్ కాంబినేషన్

## పూజా కార్యక్రమలతో ప్రారంభం




జూనియర్ ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబినేషన్లో 'ఎన్టీఆర్31' శుక్రవారం పూజా కార్యక్రమాలతో మొదలైంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా ప్రారంభమైంది. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ ఇరు కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. 'కేజీఎఫ్', 'సలార్' సినిమాలతో సక్సెస్ రేస్‌లో ఉన్న ప్రశాంత్ నీల్.. ఎన్టీఆర్‌తో సినిమాను ప్రకటించి చాలాకాలమైంది. తారక్ ఆర్ఆర్ఆర్, తదుపరి దేవర చిత్రాలతో బిజీగా ఉండటం, నీల్ సలార్ షూటింగ్‌తో బిజీగా ఉండటంతో సినిమా ప్రారంభం డిలే అయింది. వీరిద్దరి కాంబినేషన్ లో సినిమా కోసం అభిమానులు ఎంతో ఆతురతగా ఎదురు చూస్తున్నారు. 2026 జనవరి 9 ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుందని చిత్ర బృందం తెలిపింది. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రశాంత్ నీల్ మాట్లాడుతూ 'ఈ చిత్రాన్ని అందరూ ఓ యాక్షన్ సినిమాలా భావిస్తారని నేను ముందే ఊహించాను. కానీ నేను నా జానర్‌లోకి వెళ్లాలనుకోవట్లేదు. నిజానికిది భిన్నమైన భావోద్వేగాలతో వైవిధ్యభరితంగా ఉండే చిత్రంగా ఉంటుంది. నాకిది చాలా కొత్త కథ' అని అన్నారు. 'ఎన్టీఆర్31' వర్కింగ్ టైటిల్‌తో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోన్న ఈ చిత్రానికి 'డ్రాగన్' అనే పేరు ఖరారు చేసినట్లు వార్తలు వినిపించాయి. అయితే టైటిల్ ఏంటనేది ఇంకా వెల్లడించలేదు. ఈ చిత్రాన్ని కూడా ప్రశాంత రెండు భాగాలుగా తెరకెక్కిస్తారని టాక్ నడుస్తోంది.

# తల్లి మనసుతో నిర్మాతగా ముత్యాల తనయుడు




గతంలో 50కి పైగా సినిమాలను తీసిన ప్రముఖ తెలుగు దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ నిర్మాతగా తొలిసారి సినీరంగంలోకి అడుగుపెట్టి నిర్మిస్తున్న చిత్రం తల్లి మనసు.. కమల్ కామరాజు, రచిత మహాలక్ష్మి, సాత్విక్, సాహిత్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్నీ చిత్రాన్ని ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై తెరకెక్కిస్తుండగా దర్శకత్వ శాఖలో విశేష అనుభవం గడించిన వి.శ్రీనివాస్ (సిప్పీ) దర్శకుడిగా పరిచయమవుతున్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని అన్నపూర్ణా స్టూడియోలో ఈ చిత్రం షూటింగ్ ప్రారంభోత్సవం జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ నిర్మాత పోకూరి బాబురావు క్లాప్ నివ్వగా, ఏషియన్ గ్రూప్ ఎం.డి. భరత్ నారంగ్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం, దర్శకుడు భీమనేని శ్రీనివాసరావు తదితరులు పూజా కార్యక్రమాలలో పాల్గొని, చిత్ర బృందానికి శుభాకాంక్షలు అందజేశారు. అనంతరం చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య మాట్లాడుతూ, 'టైటిల్ ను చూస్తేనే ఇది ఎంత మంచి సబ్జెక్టు అన్నది అర్ధమవుతుంది. మా అబ్బాయి అభిరుచే ఈ బ్యానర్ స్థాపనకు కారణమయ్యింది. తల్లి పాత్ర కోసం ఎంతోమందిని ప్రయత్నించాం. ఎట్టకేలకు పాత్రలో ఒదిగిపోయే మంచి ఆర్టిస్టు రచిత దొరికారు. నా దగ్గర ఎంతో మంది సహాయ, కో- డైరెక్టర్లుగా పనిచేశారు. వి.శ్రీనివాస్ (సిప్పీ)లో అద్భుతమైన టాలెంట్ చూసి, ఆయనకు అవకాశం కల్పించాం' అని అన్నారు. దర్శకుడు వి.శ్రీనివాస్ (సిప్పీ) మాట్లాడుతూ, 'పూర్వాశ్రమంలో దర్శకత్వ శాఖలో పవన్ కల్యాణ్ గారి సినిమాలతో పాటు ముత్యాల సుబ్బయ్య, ఎస్.జె.సూర్య, త్రివిక్రమ్ గార్ల వంటి పలువురు ప్రముఖ దర్శకుల వద్ద పనిచేశాను. ఓ మధ్య తరగతి తల్లి చుట్టూ తిరిగే చక్కటి కుటుంబ కథా చిత్రమిది. ఆమె మనోవేదన, సంఘర్షణను ఇందులో ఆవిష్కరిస్తున్నాం' అని చెప్పారు. చిత్ర నిర్మాత ముత్యాల అనంత కిషోర్ మాట్లాడుతూ,'ఒక మంచి సినిమా తీయాలన్న సంకల్పమే ఈ సినిమాకు కారణం. నాన్న పేరు నిలబెట్టేలా ఈ సినిమా ఉంటుంది. ప్రారంభం రోజు నుంచి యాభై రోజుల పాటు నిర్విరామంగా జరిగే షెడ్యూల్ తో షూటింగ్ పార్ట్ పూర్తి చేస్తాం. నవంబర్ లేదా డిసెంబర్ లో ఈ సినిమాను విడుదల చేస్తాం' అని చెప్పారు.



## మొహమంతా రక్తంతో

# నటి అనసూయ

టాలీవుడ్ అనసూయ యాంకర్‌గా కెరీర్ మొదలెట్టి ఏకంగా స్టార్ నటిగా ఎదిగింది. పుష్ప, రంగస్థలం లాంటి సినిమాలతో ఎక్కడా లేని క్రేజ్‌ను సొంతం చేసుకుంది. ప్రస్తుతం పుష్ప-2లోనూ నటిస్తోన్న అనసూయ.. తాజాగా మరో సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఆమె ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం సింబా. ఈ మూవీ ఇవాళ థియేటర్లలో సందడి చేస్తోంది. ఈ సందర్భంగా ఈ సినిమాకు సంబంధించిన స్టిల్స్‌ను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసింది. మురళీ మనోహర్ దర్శకత్వం వహించిన సింబాలో అనసూయ ప్రధాన పాత్రలో నటించింది. ఈ మూవీలో తన పాత్రకు సంబంధించిన ఫోటోలను తాజాగా ఇన్‌స్టాలో షేర్ చేసింది. మొహమంతా రక్తంతో తడిసి ఉన్న ఫోటోలు చూసి ఆడియన్స్ షాక్‌కు గురి అవుతున్నారు. అయితే ఈ పిక్స్ కేవలం సింబా చిత్రంలో స్టిల్స్ మాత్రమేనని.. సింబా ది ఫారెస్ట్ మ్యాన్ అంటూ క్యాప్షన్ కూడా రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.కాగా.. పర్యావరణాన్ని మనం ఎలా కలుషితం చేస్తున్నామో... దానివల్ల ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామో అనే కథాంశంతో ఈ మూవీని తెరకెక్కించారు. ఇవాళ థియేటర్లలో విడుదలైన ఈ సినిమాకు ఆడియన్స్ నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. ఈ సినిమా చూశాక కనీసం ఒక్కరిలో మార్పు వచ్చినా సంతోషమే అని గతంలో అనసూయ అన్నారు. ఇందులో జగపతిబాబు కీలక పాత్రలో కనిపించారు.



# నేను ఒంటరినని చెప్పలేదే

## కీర్తిసురేశ్

కెరీర్ ఆరంభంలో తాను ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నానని నటి కీర్తి సురేశ్ తెలిపారు. తాను నటించిన చాలా సినిమాలు బాక్సాఫీస్ వద్ద పరాజయం పొందాయని.. దాంతో చాలామంది తనని విపరీతంగా విమర్శించారని ఆమె చెప్పారు. వారి మాటల వల్ల కొన్ని సందర్భాల్లో తాను ఎంతో బాధపడ్డానని తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో చెప్పారు. అంతేకాకుండా తన రిలేషన్‌షిప్ స్టేటస్ గురించి మాట్లాడుతూ తాను సింగిల్ కాదని తెలిపారు.వర్క్ లైఫ్ విషయంలో చాలా సంతోషంగా ఉన్నా. మనసుకు నచ్చిన చిత్రాల్లో యాక్ట్ చేస్తున్నా. కెరీర్ ఆరంభంలో నేను యాక్ట్ చేసిన చాలా చిత్రాలు ఎ÷-లాప్ అయ్యాయి. దాంతో నేను ఎన్నో ట్రోల్స్ ఎదుర్కొన్నా. నాకు తెలిసి అత్యధిక ట్రోల్స్ ఎదుర్కొన్న దక్షిణాది నటిని నేనే. 'మహానటి' తర్వాత నాపై ట్రోల్స్ తగ్గాయి. విమర్శలను నేనూ స్వాగతిస్తా. వివరణాత్మక విమర్శల నుంచి కొత్త విషయాలు నేర్చుకుంటా. కానీ, కొంతమంది కావాలని నెగెటివ్ కామెంట్స్ చేస్తుంటారు. వాటిని పెద్దగా పట్టించుకోను. ఎక్కడా రియాక్ట్ కాను. కాలమే అన్నింటికీ సమాధానం చెబుతుందని భావిస్తున్నా అని కీర్తి సురేశ్ తెలిపారు. పెళ్లి గురించి మాట్లాడుతూ.. ఇద్దరు వ్యక్తులు ఒకరికొకరు గౌరవం ఇచ్చుకుంటూ జీవితాన్ని కొనసాగించడమే పెళ్లి అని నా భావన అని అన్నారు. దీంతో విలేకరి సింగిల్‌గా ఉంటున్నారు. బోర్‌గా అనిపించడం లేదా? అని ప్రశ్నించగా.. సింగిల్ అని నేను చెప్పలేదుగా అని నవ్వుతూ బదులిచ్చారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారాయి. కీర్తిసురేశ్ రిలేషన్‌లో ఉన్నారని పలువురు నెటిజన్లు భావిస్తున్నారు. అదే విషయాన్ని ఆమె పరోక్షంగా చెప్పిందనుకుంటున్నారు. కీర్తిసురేశ్ నటించిన తాజా చిత్రం 'రఘు తాత'. సుమన్‌కుమార్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఆగస్టు 15న ఇది విడుదల కానుంది. మరోవైపు, ఆమె 'బేబీ జాన్'తో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. వరుణ్ ధావన్ హీరోగా ఈ సినిమా సిద్ధమవుతోంది.




# వినూత్న కథాంశంతో సింబా

ఓ వైపు దర్శకునిగా స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూనే మరోవైపు కథా రచయితగా వినూత్నమైన కాన్సెప్ట్‌తో పలు సినిమాలకు షోరన్నర్ గా వుంటున్నారు దర్శకుడు సంపత్ నంది. గాలిపటం, పేపర్ బాయ్, ఓదెల రైల్వేస్టేషన్ ఆయన కథలతో వచ్చిన సినిమాలే. ఇప్పుడు ఆయన కథతో మరో సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అదే 'సింబా'. రంగస్థలంలో పవర్ ఫుల్ రోల్స్ లో ఆదరగొట్టిన జగపతి బాబు., అనసూయ లాంటి స్టార్స్ ఇందులో ప్రధాన పాత్రలు పోషించడంతో సినిమా అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రకృతి నేపథ్యంలో ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్, సైంటిఫిక్ ఎలిమెంట్స్ జోడించి మురళీ మనోహర్ రెడ్డి తీసిన 'సింబా' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హైదరాబాద్ లో ఓ దారణ హత్య జరుగుతుంది. చనిపోయిన వ్యక్తి పార్థ(కబీర్ సింగ్) గ్రూపుకి సంబధించిన కీలక వ్యక్తి. దీంతో ఈ కేసును సీరియస్ గా తీసుకుంటారు పోలీసులు. విచారణ జరుగుతుండగానే మరో హత్య జరుగుతుంది. ఈ రెండు హత్యల వెనుక స్కూల్ టీచర్ అక్షిక(అనసూయ), ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ ఫాజిల్(శీనాథ్ మాగంటి) ఉన్నారని నిర్ధారించిన పోలీసులు వారిద్దరిని అరెస్ట్ చేస్తారు. ఇంతలో వీరిద్దరిని చంపాలని చూసి వ్యక్తి పోలీసుల సమక్షంలోనే హత్యకు గురౌతాడు. తర్వాత ఏం జరిగింది ? అసలు ఈ వరుస హత్యలకు కారణం ఏమిటి ? ఎవరు చంపుతున్నారు ? పార్థకి, హత్యలు చేస్తున్న వ్యక్తికి లింక్ ఏమిటి ? ఇందులో పురుషోత్తమ్ రెడ్డి(జగపతిబాబు) పాత్ర ఏమిటి ? ఇదంతా మిగతా కథ. 'సింబా'లో బయోలాజికల్ మెమరీ కాన్సెప్ట్ ఆధారంగా ఒక రివెంజ్ డ్రామాగా ఈ కథని తీర్చిదిద్దిన తీరు ఆకట్టుకునేలానే వుంటుంది. ముఖ్యంగా ఒక క్రైమ్ థ్రిల్లర్ బ్యాక్ డ్రాప్ లో పర్యావరణం, పకృతి పరిరక్షణ గురించి చెప్పిన తీరుని అభినందనీయం. నిజానికి సమాజానికి చాలా అవసరమైన అంశం ఇది. మర్డర్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ తరహాలో సినిమా మొదలౌతుంది. ఫస్ట్ హాఫ్ లో వచ్చే వరుస హత్యలు కథపై ఆసక్తిని పెంచుతాయి. సెకండ్ హాఫ్ లో అసలు పాయింట్ రివిల్ అవుతుంది. ఫారెస్ట్ మ్యాన్ గా జగపతి బాబు క్యారెక్టర్ చుట్టూ వున్న నేపధ్యం ఆసక్తికరంగా తీశారు.చాలా సన్నివేశాలు ప్రేక్షకులు ఊహకు అందిపోతుంతాయి. ఫస్ట్ హాఫ్ లో పోల్చుకుంటే సెకండ్ హాఫ్ లో వచ్చే కథనం ఆసక్తికరంగా వుంటుంది.జగపతిబాబు తన అనుభవంతో ఈ పాత్రని చాలా యీజ్ తో చేశారు. ఆయన ఇమేజ్, ఆహార్యం పాత్రకు తగ్గట్టుగా వుంది. అనసూయ, శ్రీనాథ్ మాగంటి పెర్ఫార్మెన్స్ డీసెంట్ గా వుంది. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా వశిష్ఠ సింహాకి మంచి మార్కులు పడతాయి. కబీర్ పాత్రని ఇంకా బలంగా తీర్చిదిద్దాల్సింది. గౌతమి, కస్తూరి స్పెషల్ రోల్స్ లో కనిపిస్తారు. ఇక మురళీ మనోహర్ దర్శకుడిగా తన తొలి ప్రయత్నంలోనే సక్సెస్ అయ్యాడని చెప్పాలి.

PRINTED, PUBLISHED AND OWNED BY NALAM SHASHIDHAR, PRINTING AT SHARADHA PRINTERS #3-6-194, SHASTRI ROAD, KARIMNAGAR-505001.
PUBLISHED FROM #9-9-95/1, RAMNAGAR, KARIMNAGAR DISRICT, TELANGANA STATE, PIN-505001, Email id: tgktelugudaily@gmail.com, Editor : NALAM SHASHIDHAR, RNI NO: TELTEL/2014/54796, CELL: 91-9951242422.